# మహాలక్ష్మి పథకం దరఖాస్తుల విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలి



3 లో..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 10, ఫిబ్రవరి 2024




# ఎంపీ సీటు కోసం మూడు పార్టీల్లోను తీవ్ర పోటి



2 లో..

టేకులపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )-

లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాద్ స్థానాలని అభ్యర్థులెవరనే అంశం రాజకీయ పార్టీల్లో ఉత్కంఠను రేపుతోంది. 3 ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఆశావహుల మధ్య తీవ్ర పోటీ నెలకొనగా, టికెట్ కోసం ఆశావహులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. టిక్కెట్ తమకే దక్కుతుందన్న ధీమాతో పలువురు ఇప్పటికే ప్రచారాలు సైతం మొదలుపెట్టారు. అభ్యర్థులను ప్రకటించకపోయినా, సీట్లు కైవసం చేసుకునేందుకు 3 పార్టీలు ముమ్మరంగా కసరత్తులు చేస్తున్నాయి.మహబూబాద్ జిల్లాలో పార్లమెంటు ఎన్నికల వేడి ఇప్పటికే మొదలైంది.

# పాల్వంచలో రోడ్డుపైనే రోడ్డు

- -ఇందిరా కాలనీలో డ్రైనేజీల నిర్మాణం
- -దుర్భరంగా రహదారులు డ్రైనేజీల నిర్మాణం
- -పని ప్రదేశాల్లో కనిపించని అధికారులు
- -ప్రభుత్వ నిబంధనలకు తూట్లు



2 లో..

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న పలు రహదారులు,డ్రైనేజీలు అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారాయి.

# పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

-పరారీలో నిందితులు



2 లో..

# పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- మండలంలో పర్యటించిన కలెక్టర్



4 లో..

# నిషేధిత గంజాయి పట్టుకున్న కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు

-ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు



2 లో..

# ఎంపీ సీటు కోసం మూడు పార్టీల్లోనూ తీవ్ర పోటీ

3 ప్రధాన పార్టీలు బలంగా ఉన్న తరుణంలో ఆయా పార్టీలకు చెందిన నేతలు టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. మహబూబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేసేందుకు ఆశావహులు ఇప్పటికే అధిష్ఠానానికి దరఖాస్తు చేసుకున్నారు.రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో జోరుమీదున్న కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు తీవ్ర కసరత్తులు చేస్తోంది. తెలంగాణలో రెండంకెలకు తగ్గకుండా ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే గెలుపు గుర్రాల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ మేరకు ఆశావహుల పేర్లను పంపేందుకు డీసీసీ అధ్యక్షులకు ఇచ్చిన గడువు ముగిసింది.కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ ముందస్తుగా వెలువడే అవకాశం ఉందనే ప్రచారంతో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తును మరింత ముమ్మరం చేసింది. అభ్యర్థులకు సంబంధించి అన్ని రాష్ట్రాల పీసీసీలు ప్రతిపాదనలు పంపాలన్న ఏఐసీసీ ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి డీసీసీలకు సమాచారం అందించారు.ఆశావహుల పేర్లు పీసీసీ వద్దకు చేరనున్నాయి. ఒక్కో స్థానంలో నలుగురైదుగురు నేతలు టిక్కెట్ ఆశిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.మరోవైపు పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా సిద్ధంగా ఉండేలా పీసీసీ సిద్ధమవుతోంది. తాజా రాజకీయ పరిస్థితిని అంచనా వేసి క్షేత్రస్థాయిలో బలమైన అభ్యర్థులను సర్వేల ద్వారా గుర్తించాలని పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నారు. సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని గెలుపు గుర్రాలపై తుది నిర్ణయం ఉంటుందని పార్టీ సీనియర్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఎన్నికల సమయంలోగా అమలు చేయకపోతే లోక్సభ ఫలితాలపై ప్రభావం పడుతుందనే ఆలోచనలో హస్తం పార్టీ ఉంది. వాటి అమలు కోసం తీవ్ర కసరత్తు చేస్తోంది.అర్హులైన నాయకులను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి పీఈసీ సిఫారసు చేస్తుంది. ఫిబ్రవరి లో జరగనున్న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో పీఈసీ పంపిన పేర్ల జాబితాపై కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ చర్చించి అర్హులైన, ప్రత్యర్థులైన బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను గట్టిగా ఎదురొడ్డి గెలవగలిగిన సత్తా ఉన్న గెలుపు గుర్రాలను సీఈసీ ఎంపిక చేస్తుందని పీసీసీ వర్గాలు వెల్లడించాయి.కాంగ్రెస్ ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశం జరగనుంది. అప్పటి వరకు డీసీసీల నుంచి వచ్చిన ఆశావహుల వివరాలను నియోజకవర్గాలు వారీగా ఓ జాబితాను సిద్ధం చేస్తారు. పీఈసీ కమిటీ ఛైర్మన్, పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుండగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీఈసీ సభ్యులు పాల్గొంటారు. పీఈసీ సమావేశంలో డీసీసీలు పంపించిన పేర్లను నియోజకవర్గాల వారీగా పీఈసీ పరిశీలిస్తుంది.

# పాల్వంచలో రోడ్డుపైనే రోడ్డు



పారిశ్రామిక పట్టణమైన పాల్వంచలో రహదా రులు, డ్రైనేజీలు ఇతర నిర్మాణాల కోసం గత ప్రభుత్వం రూ. 60 కోట్ల నిధులను కేటాయించింది. ఈ నిధులతో మున్సిపాలిటీలోని 24 వార్డు ల్లో రహదారులు, డ్రైనేజీలు, టౌన్ హాల్ లతోపాటు పలు నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు శ్రీకారం చు ట్టారు.అయితే ఈ నిర్మాణ ప్రదేశాల్లో పర్యవేక్షణకు ఒక్క అధికారి కూడా రాకపోవడం కాంట్రాక్టర్లకు వరంగా మారింది. ఎత్తుపల్లాలున్న డ్రైనేజీల్లో ఇసుక శాతం ఎక్కువ సిమెంటు శాతం తక్కువ కలిపి డ్రైనేజీలు నిర్మిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. స్థానిక అయ్యప్ప ఆలయం ప్రదేశం నుంచి కోయిలా వాటర్



ప్లాంట్ మీదుగా గొల్లగూడెం వరకు లక్షలాది రూపాయలు వెచ్చిం చి నిర్మిస్తున్న రహదారి అత్యంత దారుణంగా మారింది. సంబంధిత కాంట్రాక్టర్ పాత సిమెంటు రోడ్డు పైనే సిమెంటు మిక్స్ కలుపుతూ రహదా రిని నిర్మిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఇంత పెద్ద మొత్తం లో జరుగుతున్న డ్రైన్, రహదారి నిర్మాణం వద్ద మునిసిపల్ సిబ్బంది కానీ వర్క్ ఇన్స్పెక్టర్ కానీ లేకపోవ డం మూలంగా కాంట్రాక్టర్ తన ఇష్టా రాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారు. సిమెంట్ రోడ్డు మీద మరో రోడ్డు ని ర్మాణం చేయడం నిబంధనలకు విరుద్ధమని పలువురు ఇంజనీర్లు పేర్కొంటున్నారు. ఇలా వేసిన సిమెంటు రోడ్డు ఎన్నో రోజులు నిలవదని పేర్కొంటున్నారు. పట్టణంలోని హమాలీ కాలనీ, ఇందిరా కాలనీలలో నిర్మించిన సిమెంటు డ్రైనేజీల పరిస్థితి మరింత దారుణంగా మారింది. డ్రైనేజీలను నాణ్యత లేకుండా వంకర,టింకరగా నిర్మించడం మూలంగా నీరు ఎత్తు పల్లాలకు వెళ్లే పరిస్థితి ఉండదు . నిబంధనలు పాటించకపోవడం మూలంగా డ్రైనేజీ నిర్మించిన ఉపయోగం ఉండదని స్థానికులు వాపోతున్నారు. ఈ రహదారులు డ్రైనేజీలు కనీసం రెండు దశాబ్దాలు అయినా ఉండాలనే లక్ష్యంతో నిర్మి స్తుండగా కనీసం ఒకటి రెండేళ్లు కూడా నిలిచే పరిస్థితి ఉండదని ఇంజనీర్లు సూచిస్తున్నారు. ముని సిపల్ అధికారులు పర్సంటేజీలకు అలవాటు పడి నిబంధనలకు నీళ్లు వదులుతున్నారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. మున్సిపల్ అధికా రుల పనితీరుపై పాల్వంచ మున్సిపా లిటీ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాసాని ఐలయ్యను సత్కరించిన కొత్వాల

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– సిపిఎం రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రముఖ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్యను ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. శుక్రవారం పాత పాల్వంచలో కొత్వాల స్వగృహానికి మర్యాదపూర్వకంగా వచ్చిన సందర్భంగా కాసానిని ఆహ్వానించి శాలువాతో ఆయనను కొత్వాల సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, సిపిఎం కొత్తగూడెం పట్టణ నాయకులు జునుమాల నగేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన గద్దల రమేష్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని దంతేలబొర ఎస్సీ కాలనీ మాజీ సర్పంచ్ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నీ హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పాల్వంచలోని పలు సమస్యల పై వివరించడం జరిగిందన్నారు. తమ గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మంత్రి కి తెలియజేసారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి గ్రామానికి సబ్ హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. టేకులపల్లి ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములకలపల్లి మండలం మూకమామిడి గ్రామానికి చెందిన కొప్పుల మారేష్ (27) గురువారం అర్ధరాత్రి పాల్వంచ నుంచి ఇల్లందు అత్తగారింటికి వెళు తుండగా టేకులపల్లి ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో రాత్రి 12:30 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య ప్రవళిక ఫిర్యాదు మేరకు టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

### –పరారీలో నిందితులు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–పాత కక్షల నేపథ్యంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన సంఘటన మండల పరిధిలోని మోతే పట్టీనగర్లో శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... సారపాక గ్రామానికి చెందిన గజ్జల ప్రవీణ్ కుమార్ అలియాస్ గజ(23)కు అదే గ్రామానికి చెందిన గుమ్మడి సతీష్, అఖిల్, జేమ్స్, మౌలు లక్కీలకు గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. పాతకక్షల నేపథ్యంలో ఎలాగైనే ప్రవీణ్ కుమార్ ను అడ్డుతొలగించుకోవాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం ఉదయం పథకం ప్రకారం ఆ నలుగురు వ్యక్తులు కలిసి మోతే పట్టీనగర్ గ్రామంలో కాపు కాసి ప్రధాన సెంటర్లో కర్రలతో తలపై విచక్షణారహితంగా దాడిచేయగా ప్రవీణ్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన సమాచారం అందుకున్న ఎస్సై రాజ్ కుమార్ పాటు భద్రాచలం సీఐ నాగరాజురెడ్డిలు అక్కడకు చేరుకుని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సంఘటన తర్వాత నిందితులు అక్కడి నుంచి పరారైనట్లు ఎస్సై తెలిపారు. మృతుడు ప్రవీణ్ కుమార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనం, కొట్లాట కేసుల్లో నిందితునిగా ఉన్నాడు. మృతుని తల్లి గజ్జల అలివేలు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అక్రమ ఇసుక తరలించే ట్రాక్టర్లు పట్టివేత



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్)– మండలపరిధిలోని సారపాకలో గోదావరి బ్రిడ్జి కింద అక్రమ ఇసుక తరలించడానికి సిద్ధంగా ఉన్న మూడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సారపాకలో గోదావరి బ్రిడ్జి కింద కొందరు వ్యక్తులు అక్రమ ఇసుకను లోడ్ చేసేందుకు ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచగా ఈ సమాచారం అందుకున్న ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో అక్కడకు చేరుకుని ఇసుక లోడ్ చేసేందుకు సిద్ధంగా ఉంచిన ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నిషేధిత గంజాయి పట్టుకున్న కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం పట్టణ పరిధిలోని బస్టాండ్ సెంటర్లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు టి ఎస్ 09ఈ హెచ్ 0459 అను నంబరు గల కారులో తరలిస్తున్న 49ప్యాకెట్లతో ఉన్నఒక క్వింటాల్ గంజాయి పట్టుకోవడం జరిగింది.కొత్తగూడెం వన్ టౌన్ సిఐ ఎం కరుణాకర్ ఆదేశాల మేరకు బస్టాండ్ సెంటర్లో ఎస్సై విజయ ఆధ్వర్యంలోని వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సూపర్ బజార్ నుంచి బస్టాండ్ సెంటర్ మీదుగా వెళ్తున్న కారుని ఎస్సై విజయ ఆపి తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పదంగా ఉన్న కార్లోని ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించగా సంభంధం లేని సమాధానాలు చెప్తూ ఉండడంతో అనుమానం వచ్చిన పోలీసులు కారును తనిఖీలు చేయగా ఒక క్వింటాల్ బరువు గల 49 నిషేధిత గంజాయి ప్యాకెట్లను గుర్తించడం జరిగింది.కారులో ప్రయాణిస్తున్న కర్ణాటక కు చెందిన పవన్ చౌహాన్, నెహ్రూ రాథోడ్ హైదరాబాద్ నారాయణఖేడ్ కి చెందిన శ్రీకాంత్ మెగావత్ లను అదుపులోకి తీసుకొని కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కార్లో ఉన్న గంజాయి విలువ దాదాపు రూ 25 లక్షలు ఉంటుందని సిఐ కరుణాకర్ తెలిపారు. కార్లో అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కరుణాకర్ తెలిపారు.

# ఘనంగా పిఆర్‌టియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**





ఇల్లదు, సూర్య (మేజర్ న్యూస్)–ప్రోగ్రెసీవ్ రికగ్నైజడ్ టీచర్స్ యూనియన్ (పిఆర్‌టియు) ఇల్లందు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి హైస్కూల్ ఎదురుగా 53వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం అధికార ప్రభుత్వానికి అనుబంధంగా ఉంటూ ఉపాధ్యాయులకు ఎన్నో రకాల ప్రయోజనాలు కల్పించిందని, గత ప్రభుత్వ మార్పుకు కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సంఘ బాధ్యులు ప్రముఖ పాత్ర పోషించారని, సంఘం ఉపాధ్యాయుల పాలిట వరమని కొనియాడారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నీ తమ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా పరిష్కరిస్తుందని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. సంఘం ఏర్పడిన నాటినుండి ఈ 53 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఎన్నో రకాల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తూ ఒకప్పుడు బతకలేని బడిపంతులు స్థితి నుండి బాగా ఉన్నతంగా మరగలుగా బ్రతకగల స్థాయికి తీసుకు రావడంలో టిఆర్టియు కృషి ఎంతో ఉందని, సంఘ అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు తమ వంతు కృషి చేయాలని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను వీలైనంత త్వరగా అమలు చేసి ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రధాన కార్యదర్శి బి.రవిఉపాధ్యాయులందరికీ పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంఘం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయులకు ఎన్నో రకాల జీవోలు సాధించి పెట్టడం జరిగిందని, తద్వారా ఉపాధ్యాయులు అనేక రకాల ప్రయోజనాలు పొందుగలిగారని తెలిపారు. ఇల్లందు మండల అధ్యక్షులు ధరావత్. రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను బాగా నిర్లక్ష్యం చేసిందని, 317 జీఓ తీసుకు రావడం ద్వారా అనేక మంది ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేసిందని,అంతేకాక తొలిమెట్టు, ఎఫ్ఎల్ఎన్ , ఉన్నతి వంటి కొన్ని విచిత్ర కార్యక్రమాలు అమలుచేయడం ద్వారా విద్యా వ్యవస్థను ప్రక్కదోవపట్టించడమే కాక ఉపాధ్యాయులను తీవ్ర వత్తిడికి గురి చేసిందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పుటికైనా ప్రస్తుత అధికార కాంగ్రెస్ ప్రభుత్వం గత లోపాలను సవరిస్తూ,ఎన్నికల మేనఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీఓ బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 40% ఫిట్మెంట్తో కూడిన పి అర్ సి ఇవ్వాలని, ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న 3 డి ఎ లతో పాటు, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని కోరారు. అలాగే ఐటీడీఏ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడంతో పాటు రాష్ట్రంలోని సింగరేణి పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరికీ 12 నెలల వేతనంతో పాటు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలన్నింటిని తీసుకెళ్లి, పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని కోరుతూ మండల శాఖ పిలుపు మేరకు సకాలంలో హాజరై, 53 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను విజయవంతం చేసిన ఉపాధ్యాయులందరికీ ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ప్రధాన కార్యదర్శి రంజాన్ మియా, ములకలపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.పూర్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఏ .శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు వి.లక్ష్మణ్, ఐటిడిఎ విభాగ ప్రతినిధులు, జీ.మోతిలాల్, జిల్లా నాయకులు బి.శ్రీనివాసరావు ,డి.వేంకటేశ్వరరావు, విజయ్‌కుమార్,మేరీ, అనిఏమేల్యా, పద్మావతి,విజయ ,బాలాజీ , శంకర్ ,బి.రవీందర్, లక్ష్మీనారాయణ,బి. సురేష్ బాబు,బి.సాగర్,మహేష్, శ్రీధర్ , రాజా గౌడ్, మంతు, వెంకటేశర్లు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన హెూమం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని వైష్ణవాలయం శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సుదర్శన హెూమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఈ సందర్భంగా యజ్ఞాచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో హెూమగుండంలో నెయ్యి, సమిధులను సమర్పించారు. ఈ సందర్భంగా యజ్ఞచార్యులు సుదర్శన హెూమం ప్రాముఖ్యత, విశిష్ట గురించి వివరించారు. కోరికలను నెరవేర్చి, ఆరోగ్యం, సంపద, శాంతి, శ్రేయస్సును అందించే అత్యంత శక్తివంతమైన హెూమం సుదర్శన హెూమం అని, ఈ హెూమం చేపించడం వలన అన్ని రకాల ఆర్థిక సమస్యలు అడ్డంకులను తొలగించి విజయవంతం చేసే శక్తివంతమైన హెూమం అన్నారు. ఈ హెూమం జరిపించిన , తిలకించిన అన్ని రకాల దోష నివారణ జరుగుతుందని తెలిపారు. హెూమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ మాట్లాడుతూ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతినెల శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హెూమం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. హెూమంలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది 8008184555, 9701951243 ,9912325329, 9849727108, ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్లు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయంలో జరుగుతున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవీ ప్యాట్లు మొదటి స్థాయి పరిశీలనను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు 1600 కంట్రోల్ యూనిట్లు, 2800 వివి పాట్స్, 1500 బాలెట్ యూనిట్లు వచ్చినట్లు చెప్పారు. నేటి వరకు 790 యూనిట్లు ప్రాథమిక పరిశీలన పూర్తి అయినట్లు చెప్పారు. ఈ నెల 14 వ తేదీ వరకు అన్ని యూనిట్లు పరిశీలన ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. ప్రాథమిక మొదటి దశ ప్రక్రియ భద్రత, సిసి టివిలు పర్యవేక్షణలో జరుగుతున్నట్లు చెప్పారు. ఎన్నికలు నిర్వాహణలో ఈవీఎంల మొదటి విడత పరిశీలన చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రాథమికంగా పరిశీలన జరిపేందుకు ఈసిఐఎల్ కు చెందిన సాంకేతిక నిపుణుల బృందం ఈవీఎంల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో శిరీష, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, ఎన్నికల విభాగం తహసిల్దార్ ధారా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రంగా ప్రసాద్, సిబ్బంది నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మహాలక్ష్మి పథకం దరఖాస్తుల విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**- దరఖాస్తులు విచారణ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – మహాలక్ష్మి పథకం దరఖాస్తులు విచారణ ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో దరఖాస్తులు విచారణ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు అందేచేసిన దరఖాస్తుల్లో గ్యాస్ నంబర్ నమోదులో తప్పిదాలను సవరించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే బృందాలను నియమించడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రూ 500 లకే ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ అందించనున్న నేపథ్యంలో ప్రజాపాలన దరఖాస్తుల విచారణ జరుగుతున్నట్లు చెప్పారు. దరఖాస్తులు విచారణ, ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ నెల 10 వరకు విచారణ ప్రక్రియ పూర్తి చేయుటకు ప్రతి గ్రామ పంచాయతీకి 4 టీములు, అలాగే మున్సిపల్ వార్డుకు ఇద్దరిని నియమించి ఆన్లైన్ చేసేందుకు లాగిన్స్ ఇచ్చినట్లు చెప్పారు. విచారణకు వచ్చే టీములకు ప్రజలు గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగ దారుని నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను నమోదు చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచేసేందుకు ప్రత్యేక యాప్ ను రూపొందించినట్లు చెప్పారు. ఈ యాప్ లో లబ్ధిదారుల వివరాలను సరి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీఓలు, తహశీల్దార్ లు, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, ఈడీఎం విజయసారథి, కౌన్సిలర్ జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా జరగాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**
**-మండలంలో పర్యటించిన కలెక్టర్**

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) - ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు జరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం చంద్రుగొండ మండల పరిధిలోని తిప్పనపల్లి వైకుంఠదామం, తిప్పనపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైకుంఠదామం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పర్యవేక్షణ కొరవడిందని, ఎందుకు జాప్యం జరుగుతున్నదని, పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నాడని ఆర్ అండ్ బి ఏఈ చెప్పిన సమాధానంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ తక్షణమే కాంట్రాక్టరు మార్చాలని పనలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైకంఠదామంలో మొక్కలు నాటారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో పర్యటించి పారిశుద్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. మురుగుకాలువల్లో చేరిన వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేయాలని చెప్పారు. వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగిస్తూ గ్రామాలను పరిశుభ్రం చేయాలని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని





సూచించారు. గ్రామాల పరిశుభ్రతకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి రోజు ఒక అంశాన్ని తీసుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. ఇట్టి కార్యక్రమాల్లో మహిళా సంఘాలు, యువత, ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. తిప్పనపల్లి గ్రామంలో సైడ్ డ్రెయిన్లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని యంపిడిఓకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, డిపిఓ రమాకాంత్, యంపిపి పార్వతి, తహసిల్దార్ సాధియా సుల్తానా, యంపిడిఓ రేవతి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**
**-జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్) - 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల విద్యార్థులకు సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిష్టరు పరిశీలించారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు సమీపిస్తున్నందున సిబ్బందికి సెలవులు నియంత్రణ చేయాలని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పారు. సబ్జెక్టుల్లో వెనుకంజలో విద్యార్థులపై ప్రత్యేకంగా మరింత ఫోకస్ పెట్టాలని చెప్పారు. గత సంవత్సరం ఈ పాఠశాలలో 84 శాతం ఫలితాలు వచ్చాయని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు రావాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. విద్యార్థులను ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకుని ఈ నెల రోజులు చాలా కీలకమని బాగా శ్రద్ద పెట్టాలని సూచించారు.విద్యార్థిదశకు కీలకమైన పరీక్షను వ్రాయబోతున్నారని, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఏదేని సబ్జెక్టులో సందేహాలుంటే తక్షణమే ఉపాధ్యాయుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని చెప్పారు. పాఠశాలలో వల్ల వర్షపు నీరు నిలుస్తుందని, డ్రైనేజి లేకపోవడం వల్ల నీళ్లు బయటకు వెళ్లడానికి అవకాశం లేకుండా పోయిందని, లెవలింగ్ చేపించాలని ప్రధానోపాధ్యారాలు కోరగా డ్రెయిన్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, డిపిఓ రమాకాంత్, జడ్పిటిసి వెంకటరెడ్డి, యంపిపి పార్వతి, తహసిల్దార్ సాధియా సుల్తానా, యంపిడిఓ రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్సు అవగాహన సదస్సు

లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్సు అధికారులు కే.రాజేష్, సీనియర్ నాన్- కమిషన్డ్ ఆఫీసర్ , దేవకాంత మిశ్రా నాన్ కమిషన్డ్ ఆఫీసర్ వారు ఇండియన్ ఎయిర్ పోర్సు ఎంపికలకు శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. దీనిలో భాగంగా పాల్వొంచ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, లక్ష్మీదేవిపల్లిలోని శ్రీ రామచంద్ర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ, కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు ఇండియన్ ఎయిర్ ఫోర్సు వలన ఉపయోగాలు, ఎయిర్ ఫోర్సులో అవకాశాలు, ఎంపిక విదానముల గురించి వివరించడం జరిగినది. ఈసదస్సులో జిల్లా యువజన, క్రీడల అధికారి టి.సీతారాం మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అర్హత గల విద్యార్థిని విద్యార్థులుఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.అగ్నిపథ్ వాయు విభాగంలో చేరుటకు ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఈ వెబ్ సైట్ లో 2024 ఫిబ్రవరి 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాదికారి సులోచన రాణి, పాల్వొంచ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చిన్న అప్పయ్య, ఎస్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ హవిళ, ఆర్.ఉదయ్ కుమార్, తిరుమల రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తదుపరి డా. ప్రియాంక అల, జిల్లా కలెక్టర్‌ని మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా ఈ అవకాశాన్ని కల్పించి నందుకు ధన్యవాదాలు తెలియజేసారు.




# పట్టపగలే వృద్ధురాలు మెడలో బంగారం చోరీ

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో శుక్రవారం ఒక వృద్ధురాలు మెడలో బంగారం చోరీ చేయడం మండలంలో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి కార్యాలయం ప్రక్కన నివాసముంటున్న రాయల లక్ష్మి వృద్ధురాలి ఇంటిలోకి ఒకరుప్రవేశించి గ్యాస్, రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించడానికి వచ్చామని ఆమెను నమ్మబలికి బలవంతంగా ఆమె మెడలో ఉన్నటువంటి బంగారం చైన్ , చెవులకి ఉన్న దిద్దులను బలవంతంగా ఆమెను బెదిరించి తీసుకొని పరారయ్యారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేస్ దర్యాప్తు చేస్తున్నారు.

# హరిఫా , రోషిన్ని వృద్ధాశ్రమ నూతన భవనాన్ని ప్రారంభించిన నిర్వహకులు.

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) అశ్వాపురం మండల పరిధిలో మంచి కంటి నగర్ సమీపంలో హరిఫా రోషిని వృద్ధుల ఆశ్రమ నూతన భవనాన్ని నిర్వాహకులు హరీపా సహనాజ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పలువురు ఆశ్రమనిర్వాహకులను ఘనంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధ ఆశ్రమాన్ని గత 13 సంవత్సరాలుగా జగ్గారం సమీపంలో అద్దె ఇంటిలో వృద్ధ ఆశ్రమాన్ని ఏర్పాటు చేసి వారికి సేవలు అందిస్తున్నారు. అక్కడ వృద్ధులకు సరియైన వసతి సౌకర్యాలు లేకపోవడంతో పాటు స్వచ్ఛమైన గాలి నీరు అందించాలనే ఉద్దేశంతో మంచి కంటి నగర సమీపంలో తమ సొంత ఖర్చులతో భూమిని కొనుగోలు చేసి నూతన భవనాన్ని నిర్మించారన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి మణుగూరు ఎన్జీవోస్, స్థానిక పెద్దలు, దాతలు హరిఫా షహనాజ్ సేవల్ని కొనియాడలేమన్నారు. సమాజంలో ఇలాంటి సేవా దృక్పథం ఉన్నవారు అరుదుగా ఉంటారని అందులో ఒక మహిళగా తాను ఎటువంటి స్వార్థం లేకుండా వృద్ధులకు సేవ చేయటం అనేది దేవుడు ఇచ్చిన వరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎస్కే ఖదీర్, ఓరుగంటి రమేష్, అనంతనేనీ సురేష్, గాదె కేశవరెడ్డి, ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ డెమోక్రసీ నుండి ప్రజాపంథా లో చేరిక



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) - గుండాల మండలం నర్సాపురం గ్రామానికి చెందిన దుగ్గి రాంబాబు ఎలియాస్ రియాజ్ న్యూ డెమోక్రసీ మండల కమిటీ సభ్యులు శుక్రవారం సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపందా) పార్టీలోకి ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య, ఆ పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ ,గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, పి. వై. ఎల్. రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజా పందా) ఆళ్లపల్లి ఏరియా ఆర్గనైజర్ బోర్ర వెంకన్న తదితరుల సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాస్ లైన్ నేతలు మాట్లాడుతూ ప్రజా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించినటువంటి దుగ్గి రాంబాబు లాంటి వారు పార్టీలో చేరడం శుభపరిణామమని, ప్రజా ఉద్యమాల బలోపేతానికి ఉపయోగపడుతుందన్నారు.

# ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేసి ప్రజలకు అందిస్తాం

-మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్





గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మిగిల్చి తమ ప్రభుత్వానికి అందించిందని ఎన్ని ఆటంకాలు ఎదురైనా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు అందిస్తామని మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన పర్యటించి స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తామన్నారు. గతంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల నిధులతో ఈ ప్రాంతంలో రహదారులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి తాను పోటీ చేయుచున్నానని కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనధికారికంగా తనకు తెలిపారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలు తెలిసిన వాడిగా గత అనుభవ దృష్ట్యా తాను రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలవబోతున్నానని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడెం ముత్యమాచారి, సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, ఈసం పాపారావు, వాంకుడోత్ రమేష్, కృష్ణ, పుష్ప రాజ్, సమ్మయ్య, ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు బొబ్బిలి పవన్ కళ్యాణ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుదుర్గా,లక్ష్మణ్, సమ్మక్క, సుశీల,రవి, బాబురావు, జాన్, శ్రీను, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులోని అక్రమ మట్టి తవ్వకాలపై బిఆర్ఎస్ పార్టీ చర్చలకు సిద్ధమా...?



కూసుమంచి, సూర్య మేజర్ : మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో దేవాలయ భూములలో అక్రమ మట్టి తోలకాలపై బి ఆర్ ఎస్ నాయకులు బహిరంగ విచారణకు సిద్ధమా అని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి రామిరెడ్డి, కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ రావు ప్రశ్నించారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తప్పు చేశాడని అధికారుల విచారణలో తేలడంతోనే పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపారని అన్నారు. చట్టం తన పని తాను చేసుకోబోతుందని దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. పాలేరు నుండి ఎమ్మెల్యేలుగా ఎందరో పని చేశారని ఎవరి హయాంలో జరగని అవినీతి అక్రమాలు మట్టి మైనింగ్ ఇసుక అక్రమాలు కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి హాయంలోనే జరిగాయన్నారు. ఆయన అనుచరులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మీ సొంత పార్టీ నేత తమ్మినేని కృష్ణయ్య హత్య విషయంలో స్పందించకుండా కొండపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ పై ఎస్సీ ఆక్ట్, బండి జగదీష్, పలువురిపై కేసులు పెట్టినప్పుడు ఎక్కడికి పోయావని అన్నారు. నువ్వు కేవలం మీ అనుచరుడు ఇంటూరి శేఖర్ విషయంలో స్పందిస్తున్నావంటే అక్రమ దందాలపై నీ వాటా ఎంత? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడివా? కమ్మ సామాజిక వర్గానికి అధ్యక్షుడివా అని వ్యాఖ్యలు చేశారు. ముత్యాల గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మంకెన వాసు, కొంతమంది నాయకులను పార్టీ మారమని మాజీ ఎమ్మెల్యే కందాల, ఆయన అనుచర వర్గం దాడులు చేపించి కేసులు పెట్టించి ఆ గ్రామంలో అలజడులు సృష్టించింది వాస్తవం కాదా అని అన్నారు. కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమల పాలెం, ఖమ్మం రూరల్ మండలాలలో కొంతమంది (షాడోస్) ఎమ్మెల్యేలుగా వ్యవహరించిన సందర్భాలు అనేకమని వివిధ పత్రికల్లో ప్రజలే చూశారని, ఆయన అనుచర వర్గం చేసిన అక్రమాలు ప్రజలకు తెలుసు అని, హైవే పేరుతో అక్రమ మట్టి తోలకాలు చేపట్టి అడ్డొచ్చిన ఎండోమెంట్ మైనింగ్ అధికారులను కూడా బెదిరించి ట్రాన్స్ఫర్ చేయించింది వాస్తవం కాదా అని అన్నారు. బహిరంగ విచారణకు సిద్ధమా? నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటారా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నా మోహన్ రావు, మండల నాయకులు మహమ్మద్ హఫీసుద్దీన్, బజ్జూరు వెంకటరెడ్డి, చుండు వీరారెడ్డి, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొరివి వెంకటరత్నం, ఎడవల్లి రామిరెడ్డి, చాట్ల సత్యనారాయణ, ఆలేటి రాంబాబు, భారీ వీరభద్రం, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎడవెల్లి ముత్తయ్య పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి 20 వేల ఆర్థికసహాయం



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తోటి కార్మికుడు మహమ్మద్ అక్బర్ కుటుంబాన్ని శుక్రవారం విద్యుత్ శాఖ ఆర్టిజన్లు పరామర్శించారు.అక్బర్ సతీమణి కి విద్యుత్ శాఖ ఆర్టిజన్ లు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.సహాయం అందజేసిన వారిలో (327)యూనియన్ డివిజన్ కార్యదర్శి వల్లాల యుగంధర్,విప్ప మోహన్,ఎన్. కోటేశ్వరరావు, గుర్రం నాగరాజు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి సరిత

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ప్రజలందరూ పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రత్యేక అధికారి సర్వశుద్ధి సరిత అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం ఏ గ్రామంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సర్వశుద్ధి సరిత ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధి అంశాలపై గ్రామస్తులతో చర్చించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు పారిశుద్ధం పట్ల అలసత్వంగా వుంటే రోగాల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. సీఎం , డిప్యూటీ సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలలో గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలు సంబంధించిన అర్హులైన వారందరికీ అందుతాయని తెలిపారు. స్థానిక నాయకులు గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను గురించి ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకెళ్లారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు, మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, కావూరి వెంకట్రావు, షేక్ రంజాన్, వడ్డేబోయిన ఉపేంద్ర, అంగన్వాడీలు, ఆశాలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## నీలాద్రి నూతన చైర్మన్ గా చీకటి నరసింహారావు

### ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన పెనుబల్లి మండల పెద్దలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** నీలాద్రిశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు ఎన్నికయ్యారు. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలాద్రిశ్వర ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు పేరు ప్రతిపాదించి ఆమోదించిన అనంతరం చీకటి చిన్న నరసింహారావు ని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీలాద్రిశ్వరాలయ చైర్మన్ గా చీకటి చిన్న నరసింహారావు నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నూతన చైర్మన్ కి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, పంది వెంకటేశ్వరరావు, కాకా వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, సూర్యదేవర రవికుమార్, షేక్ కరిముల్లా, ఈడ కమలాకర్, వంగ నిరంజన్, మెట్టపల్లి కిరణ్ కుమార్, మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా దామోదర్, మామిళ్ళ సత్యనారాయణ, పిల్లి నవజీవన్, పసుమర్తి ఉమామహేశ్వరరావు, పసుమర్తి విశ్వనాధ్, కొప్పుల వెంకటేశ్వర్లు, ఆళ్ల రాజశేఖర్, దొంతు మాధవరావు, మల్లెల రాజ, చీపి నరసింహారావు, ఎడ్ల వెంకటేశ్వరావు, గోదా చెన్నారావు, కావిటి శీను, కర్రికమలాకర్, పామర్తి అమర్నాథ్, ఇతర పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా మహాసభలు. హాజరవుతున్న రాష్ట్ర మంత్రులు..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలు 11,12. రెండు రోజులు, ఖమ్మం నయాబజార్ పాఠశాల ఆవరణంలో అంగరంగ వైభవంగా ప్రారంభమవుతుందని జిల్లా ఉపాధ్యక్షులు జి.మల్లయ్య తెలియజేశారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ





మహాసభలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి గౌరవనీయులు భట్టి విక్రమార్క మల్లు తో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , సీతక్క హాజరవుతున్నారని ఆరు అంశాలపై మాట్లాడటానికి ప్రొఫెసర్లు,వక్తలు వివిధ శాఖల అధికారులు హాజరవుతారని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కార్యదర్శి ఉమాదేవి మాట్లాడుతూ మహిళల స్థితిగతులు కర్తవ్యాలు అనే అంశంపై మాట్లాడటానికి హేతువాద రచయిత్రి చందన చక్రవర్తి హాజరవుతున్నారు. కావున మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై చై తన్యవంతం కావాల్సిందిగా కోరారు. జిల్లా బాధ్యులు రామకోటి మాట్లాడుతూ అసమాన సమాజంలో సమానత్వ విద్య– సాధ్యసాధ్యాలు అనే అంశం పైన ప్రొఫెసర్ బుర్ర రమేష్ ఎన్సీఈఆర్టీ భోపాల్ నుంచి వస్తున్నారు. వీరితోపాటు చాలామంది వక్తలు విచ్చేసి అమూల్యమైన సందేశాలు ఇస్తారు.ఈ మండలం నుండిఅధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యా అభిమానులు పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవేందర్ శంకర్ జిల్లా కౌన్సిలర్ నరసింహారావు నాయకులు భాస్కర్ వీరన్న సతీష్ రాజు,జ్యోతి భద్రు, యకయ్య, స్వరూప బాబురావు,రమణ ఉపేందర్,వెంకన్న, దుర్గ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో రుణాలు చెల్లిస్తేనే వడ్డీ రాయితీ

**రెన్యూవల్ చేయించుకున్న రుణమాఫీ వర్తిస్తోంది.**

**విలేకరుల సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం.**

**ఖమ్మం సూర్య బ్యూరో** పంట రుణాలు సమయానికి చెల్లిస్తేనే వడ్డీ రాయితీ వర్తిస్తుందని డీసీసీబీ బ్యాంకు చైర్మన్ కూరకుల నాగభూషణం అన్నారు.శుక్రవారం బ్యాంకు సీఈవో అభీద్ ఉర్ రెహమాన్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగభూషణం మాట్లాడారు.పంట రుణాలు తీసుకున్న సాగు రైతులు ఏడాది లోపు తిరిగి చెల్లిస్తే,సదరు రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తోందన్నారు.సకాలంలో రుణాలు రెన్యూవల్ చేయించుకోకపోతే 13 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తోందని స్పష్టం చేశారు.రెన్యూవల్ చేయించుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తోందన్నారు.అపోహలు నమ్మి రుణాలు చెల్లించకపోవడం సరికాదని నాగభూషణం అన్నారు.మార్టిగేజ్ రుణాలు తీసుకున్న కస్టమర్లు తక్షణమే ఆర్థిక ఏడాదిలోగా రుణాలు చెల్లించాలని తెలిపారు.ఆయా బ్రాంచ్ ల మేనేజర్లు రుణాల రికవరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.త్వరలో మరో నాలుగు న్యూ బ్రాంచ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఆర్బీఐ కి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు.లాస్ట్ ఇయర్ ఆశించిన మేరకు లాభాలు రావడంతో ఉద్యోగులకు,అధికారులకు 15 రోజుల బోనస్ అందజేసినట్లు గుర్తు చేశారు.తమ పాలక వర్గం బ్యాంకు టర్నోవర్ 22 కోట్లు ఉంటే,ప్రస్తుతం 30 కోట్లకు చేరువ కావడం సంతోషాదయకంగా ఉందన్నారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు పూనుకొల్లు రాం బ్రహ్మం,ఆర్ఎం పద్మావతి పాల్గొన్నారు.



# నాటు బాంబుల మోత

- భయం గుప్పిట్లో పశువుల కాపరులు,మూగ జీవాలు
- మట్టి తరలింపు మాటున అక్రమ క్వారీ నిర్వహణ
- నాటు బాంబులతో పెద్ద,పెద్ద బండలను గుల్ల చేస్తున్న అక్రమార్కులు
- పాత సెంటర్ లోని కిరాణ షాపుల నుండి నాటు బాంబుల తయారీ సామాగ్రి కొనుగోలు







**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి మండలంలో అక్రమ మట్టి మాఫియా అండతో , క్వారీ నిర్వాహకులు నాటు బాంబుల మోత మోగిస్తున్నారు. అనుమతులు లేకుండా రాళ్ల క్వారీలు,మట్టి తవ్వకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. మట్టి మాఫియా అంతా సిండికేట్ ముఠా గా ఏర్పడి పొలాలు చదును పేరుతో అక్రమంగా మట్టి తరలిస్తుండగా ,మట్టి తరలించిన చోట పెద్ద ,పెద్ద బండరాళ్ళు బయటపడటంతో వాటిలో క్వారీ తవ్వకాలు చేపడుతున్నారు.మండల పరిధిలోనీ కొమ్మేపల్లి,కొత్తూరు, రేజర్ల తదితర గ్రామాలలోని రూతులు సింగరేణి భూములు కోల్పోయారు.ఇదే అదునుగా భావించిన మట్టి మాఫియా ముఠా గా ఏర్పడి పొలాలను లీజ్ కు తీసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని రాత్రి ,పగలు తేడా లేకుండా పెద్ద,పెద్ద వాహనాలతో బెరుకు లేకుండా తరలిస్తున్నారు.అనంతరం నాటు బాంబులతో పెద్ద, పెద్ద బండలు పేల్చుతు రాళ్ల క్వారీలు నిర్వహిస్తున్నారు. ఈ విధంగా అక్రమార్కులు లక్షలు దండుకుంటున్నారు. పెద్ద,పెద్ద బండలను పగుల కొట్టాలి అంటే శ్రమతో కూడిని పని కావటంతో శ్రమ లేకుండా నాటు బాంబులను ఉపయోగించి రాళ్ళను గుల్ల చేస్తున్నారు.నాటు బాంబుల తయారీకి కావాల్సిన మందు గుండు సామాగ్రిని పట్టణం లోని పాత సెంటర్ లోని కిరాణా షాపుల్లో కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.నిత్యం బాంబులు పేల్చుతుండటంతో అటువైపు పశువులను మేపే కాపరులు భయం,భయంగా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తిరుగుతున్నట్లు తెలుపుతున్నారు.మూగ జీవాలు కూడా పెద్ద,పెద్ద శబ్దాలకు పశువులు కూడా బెదిరి వెళ్ళిపోతున్నాయని,సరిగా మేత కూడా మేయటం లేదని వాపోతున్నారు. మట్టి తవ్వకాలు పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండా నాటు బాంబులతో రాళ్ల క్వారీలు నిర్వహించటం అయా గ్రామాలో చర్చాంశనీయంగా మారింది. ఇంత తతంగం జరుగుతున్నా ఏ ఒక్క అధికారి కూడా అక్రమ రాళ్ల క్వారీల పై దృష్టి సారించక పోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్వహిస్తున్న మట్టి తోలకాలు,క్వారీల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిజెపి మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి - విఠల్ రావు

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని పిలుపు.**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
దేశ సంపద సంపన్నులకేనా?
కార్మికులను ఆదుకోరా అని
సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ప్రశ్నించారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వత్రిక చేయాలని పిలుపునిచ్చారు.
హమాలి యూనియన్ ఆధ్వర్యంలో అన్నపురెడ్డి లక్ష్మయ్య అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశంలో చలమాల విఠల్ రావుమాట్లాడుతూ.. కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను గ్రామీణ భారత బందును విజయవంతం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ రాయితీలు ప్రకటిస్తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని అందులో పొందపరచిన లౌకిక వాదాన్ని తారుమారు చేస్తూ హిందూ రాజస్థాపన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ తన ఏజెండాను ముందు తీసుకు వెళుతుందని తెలిపారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి చావులు ఈ పాలకులకు పట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, గుజ్జా వెంకటేశ్వర్లు,భూక్య రాములు, అన్నపురెడ్డి రాములు, సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, గుడిమెట్ల బాబు కంటే సత్యం చెడికిమళ్ళ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ప్రాంగణంలో ఉద్యోగ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం నగరంలోని టేకులపల్లి మహిళాప్రాంగణం లో కంప్యూటర్ ట్రైనర్,నర్సింగ్ ట్యూటర్ అధ్యాపక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మహిళా ప్రాంగణం ఆఫీసర్ వేల్పులు విజేత తెలిపారు.కంప్యూటర్ ట్రైనర్ కు 5 ఏళ్ళు,నర్సింగ్ ట్యూటర్ కు 5 నుంచి 10 ఏళ్ళు అనుభవం కలిగి ఉండాలని అన్నారు.ఈ పోస్టులకు డిగ్రీ,పిజిడిసిఏ... నర్సింగ్ కోర్స్ ను అభ్యర్థులు చదివి ఉండాలని కోరారు.ఈ నెల 12 న మహిళాప్రాంగణం లో అప్లికేషన్స్ ఇవ్వాలని కోరారు.

## 15న జేఎల్ఎం స్థంభం ఎక్కే పరీక్ష.

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 15న విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో జేఎల్ఎం(జూనియర్ లైన్ మెన్) అభ్యర్థులకు స్థంభం ఎక్కే పరీక్ష నిర్వహించనున్నట్లు ఎస్ఈ ఎ. సురేందర్ తెలిపారు.అదే రోజు విద్యార్హత సర్టిఫికెట్స్ పరిశీలన ఉంటోందని అన్నారు.

## ఘనంగా సమ్మక్క సారక్కలకు పూజలు





ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలో సమ్మక్క సారక్కలకు ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు చేశారు. గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం తో ముగిశాయి. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, చిన్నారులు, మహిళలు, యువకుల ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ సమ్మక్క సారక్కలను గద్దెల వద్దకు తీసుకొచ్చారు. చివరి రోజైన శుక్రవారం అమ్మవార్లకు బోనాలను ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. వర్షాలు కురవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు పండాలని, తమ కోరికలు నెరవేరాలని దేవతలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మారావుపేట గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో రైతుల ఆందోళన



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :** సీతారామ ప్రాజెక్టు సంబంధించిన అనుబంధ కాలువను రద్దు చేయాలని కోరుతూ గిరిజన రైతులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ, రేపల్లెవాడ, ఏన్కూరు గ్రామాలకు చెందిన చిన్న, సన్న కారు గిరిజన రైతులు, ఆందోళన చేశారు. తమ పొలాల నుంచి ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులు భూములు సర్వే చేసి కాలువ నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ కాలువ వల్ల ఏ ఒక్క రైతుకు చెందిన, భూములసాగుకు ఉపయోగం లేదని, నష్టదాయకంగా ఉన్నందున ఈ కాలువను రద్దు చేసి న్యాయం చేయాలని రైతులు కోరారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొ%శీ%తు రాంబాబు, బానోత్ బాలాజీ, దంతే బోయిన నాగేశ్వరరావు,వేణు మాధవరావు, కృష్ణయ్య, శ్రీహరి, కిషన్, నాగభూషణం పాల్గొన్నారు.

## ఈనెల 11వ తేదీన వి టిజీ సెట్ పరీక్ష

**అడవి మల్లెల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...తెలంగాణ గురుకుల సాధారణ ప్రవేశ పరీక్షలు (వి.టిజి సెట్) పెనుబల్లి మండలం అడవి మల్లెల గురుకుల పాఠశాలలో ఈనెల 11వ తేదీన ఉదయం 10 గంటలనుండి 1గంట వరకు నిర్వహించబడతాయని టిఎస్డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపల్ ఎం. రాజ్యలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో రాసే విద్యార్థులు 11వ తేదీ ఉదయం 10 గంటల లోపు పాఠశాలలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. నిమిషం ఆలస్యమైనా అనుమతి నిరాకరించబడుతుందని ఆమె తెలిపారు. అడవి మల్లెల గురుకుల పాఠశాలకు రోడ్డు సౌకర్యం ఉందని వియ్యం బంజర నుండి సత్తుపల్లి వైపు వెళ్లే జాతీయ రహదారి లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద దిగి అక్కడి నుండి నాలుగు కిలోమీటర్ల ప్రయాణిస్తే పాఠశాలకు చేరుకోవచ్చని విద్యార్థుల తల్లిదండ్రులకు రూట్ మ్యాప్ ని సూచించారు. కావున తల్లిదండ్రులు గమనించి పరీక్ష సమయానికి పాఠశాలలో విద్యార్థులను హాజరపరచాలని ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి తెలియజేశారు.

# సదరం అంతరాయంపై దివ్యాంగుల అందోళన..

### మండల కేంద్రాలలో సదరం క్యాంపులు నిర్వహించాలి ....సీపీఎం



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 9)సదరం క్యాంపులో పాల్గొనటానికి చేయాల్సి స్లాట్ బుకింగ్ లో ఇబ్బందులపై సింగరేణిలో దివ్యాంగులు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం అందోళనకు దిగారు.సదరమ్ క్యాంపులో ప్రవేశం కోసం ముందస్తుగా మీసేవాలో దివ్యాంగులు స్లాట్ బుకింగ్ పక్రియను చేయాల్సి ఉంటుంది. కారేపల్లి మండలానికి చెందిన దివ్యాంగులు గురువారం మీ సేవా సెంటర్‌కు ఉదయమే చేరుకుని క్యూలో నిల్చున్నారు. మీ సేవాలు తీసిన అనంతరం ఉదయం 11 గంటల వరకు స్లాట్ బుకింగ్ ఓపెన్ కాలేదు. 11 గంటలకు ఓపెన్ కావటం ముగ్గురికి స్లాట్ బుకింగ్ కావటం మళ్లీ బుకింగ్ అగిపోయింది. దీంతో దివ్యాంగులు ఇబ్బదులు పడ్డారు. విషయం తెలుసుకున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర లు మీ సేవా సెంటర్ కుచేరిన దివ్యాంగుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రతి సారి మీ సేవాకు రావటం స్లాట్ బుకింగ్ కాక వెనుతిరగటం అవుతుందని దివ్యాంగులు తెలిపారు. దీనిపై కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. స్లాట్ బుకింగ్ అంతరాయన్ని నివారించాలని, అందోళన వద్దకు అధికారులు రావాలని డిమాండ్ చేశారు. అందోళనను ఉద్దేశించి సీపీఎం నాయకులు కొంజెబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర లు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌లో కోసం దివ్యాంగులు అవస్థలు పడుతున్నారన్నారు. ఒక్కక్కరు స్లాట్ బుకింగ్ కోసం నాల్గుఐదు విడుతల మీ సేవ కేంద్రానికి వచ్చినా బుకింగ్ కావటం లేదన్నారు. దివ్యాంగుల నిస్సయతను దృష్టిలో పెట్టుకోని సదరం క్యాంపులను మండల కేంద్రాలలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులను గుర్తిస్తే ఫించన్ భారం ప్రభుత్వంపై భారం పడుతుందని ప్రభుత్వమే స్లాట్ బుకింగ్‌కు అంతరాయాలు కల్గిస్తుందనే ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి దివ్యాంగులకు ఇబ్బందులు లేకుండా సదరం క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ అందోళనకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ సంఘీభావం ప్రకటించారు అందోళన వద్దకు సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు చేరుకోని అందోళన విరమించాలని కోరారు. అధికారులతో మాట్లాడి అందోళనను విరమింపచేశారు.

# ఓవర్ రైల్ జంక్షన్ గా మోటమర్రి రైల్వే స్టేషన్

### 1746.20 కోట్ల నిధుల అంచనా వ్యయంతో మహర్ధశ మోటమర్రి,విష్ణువురం డబుల్ లైన్ తో విస్తరించనున్న రైల్వే సేవలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్) :** ఎన్నో దశాబ్దాల కల.. ఎట్టకేలకు కార్యరూపం దాల్చబోతుంది. ప్రధానమంత్రి మానస పుత్రికగా భావించే రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు ఖమ్మం జిల్లా బోనకల్ మండలం మోటమర్రి రైల్వే స్టేషన్ కి మంజూరు కావడంతో జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుతో పాటు మోటమర్రి నుంచి విష్ణువురం వరకు 88.81 కిలోమీటర్ల మేర డబుల్ లైన్ వేసేందుకు కేంద్ర క్యాబినేట్ రూ.1746.20 కోట్ల నిధుల అంచనా వ్యయంతో అమోదించారు. దీంతో దేశంలోని పలు రాష్ట్రాలకు మోటమర్రి జంక్షన్ గుండా రైల్వే సేవలు విస్తరించనున్నాయి.

**సులభతరం కానున్న రైల్వే సేవలు:**

పారిశ్రామిక రవాణా పరంగా చిట్యాల మరియు నార్కట్పల్లిలో ఉక్కు పరిశ్రమ. విష్ణుపురం, జాన్పహాడ్, మేళ్లచెర్వు, మఠంపల్లి, జగ్గయ్యపేట, రామాపురం ప్రాంతాలలో అత్యదికంగా సిమెంటు పరిశ్రమలు ఉన్నాయి. యదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు, నల్లగొండ, మిర్యాలగూడ ప్రాంతాలలో గల ఎఫ్ సీ ఐ కేంద్రాలతో పాటు నార్కట్పల్లి, హైదరాబాద్, విజయవాడ పారిశ్రామిక ప్రాంతాలకు రైలు మార్గల ద్వార రవాణా కొనసాగుతుంది. ప్రదానంగా సిమెంటు, బొగ్గు, ఉక్కులను గూడ్సు రైళ్ల ద్వార విస్తృతంగా రవాణా చేయడం ద్వార ఉపాది, అర్ధిక పరిపుష్టితో పాటు రైల్వేశాఖకు అదనపు ఆదాయం సమకూరనుంది. మోటమర్రి నుంచి విష్ణుపురం వరకు డబుల్ లైన్ పూర్తైతే గుంటూరు నుంచి సికింద్రాబాద్ కు పలు ఎక్సప్రెస్, ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెరగడంతో పాటు తక్కువ వ్యవధి లో ప్రయాణం సాగించవచ్చు. మోటమర్రి వద్ద 10.87 కిలోమీటర్ల మేర విస్తరించనున్న రైల్ ఓవర్ రైలు ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే పలు ఎక్స్ ప్రెస్, ప్యాసింజర్ రైళ్ల క్రాసింగ్ భాదలు పూర్తిగా తగ్గనున్నాయి. సికింద్రాబాద్ నుంచి విజయవాడ వరకు రైళ్ల సగటు వేగం పెరిగి ప్రయాణికుల కష్టాలు తొలగిపోతాయి. రవాణా అంశంలో గూడ్స్ వ్యాగన్ టర్న్ రౌండ్ సమయం తగ్గుతుంది.



**జిల్లాకు రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు రావడం చారిత్రాత్మకం:**

గల్లా సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

జిల్లాలోని మోటమర్రి రైల్వే స్టేషన్ వద్ద రైల్ ఓవర్ రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకం. ఎన్నో ఏళ్లుగా జిల్లా ప్రజల చిరకాల వాంఛను ప్రధాని మోదీ తీర్చడం అబినందనీయం. ఈ ప్రాజెక్టు ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలతో పాటు అంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా గుండా పలు ప్రాంతాలకు విస్తరించి మేరుగైన రైల్వే సేవలు ప్రజలకు సులభతరంగా అందనున్నాయి. ఈ ప్రాజెక్టు ను తెలంగాణా, అంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రలను కలిపే ప్రదాన రైల్వే మార్గంగా చెప్పవచ్చు.

# గ్రామ ప్రథమ పౌరుల సేవలు అమోఘం

### మండల పదవీ విరమణ పొందిన సర్పంచులను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య









కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (9) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే సీ ఆర్ సారథ్యంలో గ్రామాల్లో ప్రజలకు గ్రామ ప్రథమ పౌరులు అందించిన సేవలు అభినంద నీయమని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు . మండలానికి చెందిన ప్రథమ పౌరులు పదవీ కాలంతో పదవీ విరమణ పొందిన ప్రథమ పౌరులు ఉప సర్పంచులను సండ్ర వెంకట వీరయ్య సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు. పదవులు లేకున్నా, ప్రజా సేవలో ఉండడం గొప్పతనమని ,రానున్న రోజుల్లో వచ్చే అవకాశాలను అంది పుచ్చుకోవాలని, ఆయన సూచించారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో గ్రామ ప్రథమ పౌరులు అందించిన సేవలు చిరస్థాయిలో నిలుస్తాయన్నారు. గ్రామాల్లో పల్లెపార్కులు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, హరితహారం, వైకుంఠ ధామాలు, బతుకమ్మ ఘాట్లు, చెరువుల ,మరమ్మతులు, తదితర నిర్మాణాలు చేపట్టి స్వరాష్ట్ర పునర్నిర్మాణంలో పాలుపంచుకున్న మీ సేవలను ప్రజలు గుర్తుంచు కుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశివరాత్రి తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

### పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్







పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పెనుబల్లి మండలం నీలాద్రిశ్వర ఆలయంలో ఈవో రమణ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి పరమశివుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలాద్రి లో జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళ సందర్భంగా దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహా శివరాత్రి రోజున అన్ని రకాలుగా సహకరిస్తుందని చరవాణి ద్వారా తెలియజేశారు. ముఖ్యంగా మహిళా భక్తులకు స్నానాల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, త్రాగునీరు, సౌకర్యం, కరెంటు, ఏర్పాట్లపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. శివ సన్నిధికి వచ్చే భక్తుల ప్రతి దృష్ట్యా పోలీసు భద్రత, పటిష్ట నిఘా వ్యవస్థతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు మట్టా దయానంద్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కుల మోహన్రావు, ఏసీపీ రామానుజం, సీఐవెంకటేష్, ఎస్సై వెంకటేష్, ఈవో రమణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, షేక్ కరీముల్లా, పంది వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## చలో నల్గొండ పోస్టర్ ఆవిష్కరణ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చలో నల్గొండ పోస్టర్లను ఆవిష్కరించారు. పెనుబల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ తలపెట్టిన చలో నల్లగొండ బహిరంగ సభకు విజయవంతం చేయాలని టిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణానది పరివాహక ప్రాంతానికి జరగనున్న నష్టపై ప్రజలు వివరించడమే చలో నల్గొండ ముఖ్య ఉద్దేశమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలేఖ్య వినీల్, జడ్పిటిసి చెక్కుల మోహన్రావు, కనగాల వెంకటరావు, కోటగిరి సుధాకర్ బాబు, కనగాల సురేష్ బాబు, లగడపాటి శ్రీను, భుఖ్య ప్రసాద్, మందడపు అశోక్ కుమార్, తేజవత్ తావు నాయక్, గోదా చెన్నారావు, తాళ్లూరు శేఖర్, పానెం నాగేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా స్మార్ట్ కిడ్జ్ క్రీడా సంబురం ప్రారంభం

- క్రీడా పోటీలు నైపుణ్యాలను పెంచుతాయి...
జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్.
- ఆకట్టుకున్న విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ .












**ఖమ్మం (సూర్య బ్యూరో)** :స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో క్రీడా ప్రాంగణంలో శుక్రవారం స్కూల్ స్పోర్ట్స్ మీట్ అట్టహాసంగా ప్రారంభమైంది.తొలుత పాఠశాల విద్యార్థులు ఫ్లాగులతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. ముఖ్య అతిథి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ , పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య లు విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జరిగిన క్రీడా సంబురం ప్రారంభ సభలో ముఖ్య అతిథి లింగాల కమల్ రాజ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లింగాల కమల్ రాజు మాట్లాడుతూ క్రీడా పోటీలు విద్యార్థులలోని క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తాయన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచి వారు ఉన్నతంగా ఎదిగేలా దోహదపడతాయన్నారు. ప్రతి పోటీలో విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పాల్గొని బహుమతులు సొంతం చేసుకోవాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ లో విద్యార్థులను చదువుతోపాటు క్రీడా, సాంస్కృతిక, వైజ్ఞానిక అంశాల్లో ప్రోత్సహించడం




అభినందనీయం అని కమల్ రాజ్ తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు సంపూర్ణ సహకారాన్ని అందించడం అభినందనీయమని వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతి ప్రతిభను అన్ని అంశాల్లో వెలికితీయడానికి తమ పాఠశాల నిరంతరం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి లింగాల కమల్ రాజ్ జెండా ఊపి క్రీడా పోటీలను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, హార్డిల్స్, టెన్నికాయిడ్, అథ్లెటిక్స్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథి లింగాల కమల్ రాజును పాఠశాల యాజమాన్యం శాలువా, జ్ఞాపకలతో ఘనంగా సత్కరించారు.

# ఆశ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



## -సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా





ఖమ్మం (సూర్య బ్యూరో)ఆశా వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషికాలు ఇంకా రాలేదు. గతంలో ప్రతి నెల 2వ తేదీన పారితోషికాలు ఆశా వర్కర్ల అకౌంట్లో పడేవి. కానీ ఇప్పుడు రెండు నెలలు దాటినా ఆశా వర్కర్లకు నేటికీ పారితోషికాలు అకౌంట్లో పడలేదు. పారితోషికాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబ అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితికి రాష్ట్రంలోని ఆశా వర్కర్లు నెట్టబడుతున్నారని వెంటనే పారితోషకాలు విడుదల చేయాలని గత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆశా వర్కర్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్ , కళ్యాణం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు. వీరికి నేటికీ కనీస వేతనం లేదు, కనీసం ఫిక్సిడ్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదు. ప్రభుత్వం చెల్లిస్తున్నవి చాలీచాలని అతి తక్కువ పారితోషికాలు మాత్రమే. ఇవి కూడా సకాలంలో రాకపోవడంతో ఆశాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి మరో వైపు పండుగలు క్రిస్టమస్, కొత్త సంవత్సరం, సంక్రాంతి పండుగలు కూడా ఈ కాలంలో వచ్చాయి. ఇలాంటి సందర్భంలో కూడా పారితోషికాలు సకాలంలో రాకపోతే ఎలా బతకాలని ఆశా వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. డిసెంబర్, జనవరి రెండు నెలల పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలని, సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి రమ్య యూనియన్ జిల్లా కార్యదర్శి బి అమల జిల్లా నాయకులు రమణ రాణి, కమల, సమాధానం, నాగమణి, జ్యోతి, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర జేబు దొంగల అరెస్ట్



**సూర్య ప్రతినిధి ఖమ్మం** రద్దీగా ఉండే బస్టాండులలో మాటు వేసి ప్రయాణికుల విలువైన సామాన్లు దొంగిలించే అంతరాష్ట్ర జేబు దొంగల కిలాడీ గ్యాంగ్ ను ఖమ్మం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం నగర ఏసీపీ హరికృష్ణ శు క్రవారం తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం, ఎన్టీఆర్, ఏలూరు





జిల్లాలకు చెందిన ఏడుగురు ముఠా సభ్యులు పథకం ప్రకారం ములుగు జిల్లాలో జరుగుతున్న మేడారం సమ్మక్క,సారలమ్మ మహా జాతరకు వెళ్లి అక్కడకు వచ్చే భక్తుల విలువైన వస్తువులు, డబ్బులను చోరీ చేసేందుకు రైలులో బయలుదేరారని తెలిపారు. నిందుతులు ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగి ఖమ్మం బస్టాండు తదితర ప్రాంతాలలో అనుమానాస్పద తిరుగుతున్న నిందుతులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో వ్యవహారం బయట పడింది నిందుతులపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్ ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రద్దీగా ఉండే జాతరలు,ఉత్సవాలు, బస్సు ప్రయాణికుల చుట్టూ నిలబడి దృష్టిని మరల్చి పర్సులు, బ్యాగ్ లు కత్తిరించి విలువైన వస్తువులు,డబ్బులు చాకచక్యంగా దొంగిలిస్తారు మేడరం జాతరకు వెళ్లే భక్తులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా వుండాలని విజ్ఞప్తి చేశారు గత కొన్ని ఏళ్ళుగా ఆంధ్రప్రదేశ్ లో చోరీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు, వీరిపై ఆయా జిల్లాలో 50 కేసుల వరకు నమోదు అయినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన నిందుతులు రావుల పార్వతి(35కొత్త వలస గ్రామం/మండలం, విజయనగరం జిల్లా రావుల రమణ(40)కొత్త వలస గ్రామం/మండలం, విజయనగరం జిల్లా దాసు యేసు మణి(23) రంగాపురం గ్రామం శృంగవరపుకోట మండలం విజయనగరం జిల్లా దాసు యాకూబ్(29) రంగాపురం గ్రామం, శృంగవరపుకోట మండలం, విజయనగరం జిల్లా మల్లాది సిద్ధరావు(40) మాధవరం గ్రామం ఎ. కొండూరు మండలం ఎన్టీఆర్ జిల్లా. కొమ్ము రాము(30) మాధవరం గ్రామం ఎ.కొండూరు మండలం ఎన్టీఆర్ జిల్లా.బూరుగు సత్యనారాయణ,(50)తాడువాయి గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం ఏలూరు జిల్లా

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న వైరా ఎస్సై మేడా ప్రసాద్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** ఖమ్మం జిల్లా వైరా మధిర రోడ్ లో పోలీస్ శాఖ అధికారులు ఆదేశాల మేరకు వైరా ఎస్సై మెడా ప్రసాద్ ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెండింగ్ చలానాలు వెంటనే కట్టుకోవాలి పోలీస్ శాఖ వారు రాయితీ కల్పించారు అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఆటో డ్రైవర్లు ఎక్కడబడితే అక్కడ ఆటోలు నిలపడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని ఆటోకాగితాలు. డ్రైవింగ్ లైసెన్సులులేనటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నేరాల నియంత్రణకు పోలీసులకు సహకరించాలని ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్తానాలకు చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎస్సై మెడా ప్రసాద్. హెడ్ కానిస్టేబల్స్ సయ్యద్. జలీల్.మహమ్మద్ ఘని.షేక్ యాఖూబ్ పాషా. మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** పి ఆర్ టియు వైరా మండల కార్యాలయం లో జెండాను ఆవిష్కరించిన పిఆర్టియు రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షురాలు, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నంబూరి కనకదుర్గ ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను 1989 నుండి పిఆర్టియు సంఘంలో ఉన్నానని 52 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలను, మెరుగైన సౌకర్యాలను కల్పించి రాష్ట్రం లోనే అగ్రగామిగా ఉన్న గొప్ప చరిత్ర కలిగిన సంఘం పి ఆర్ టియు అని తెలిపారు. ఈ సందర్భంగా గరికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ మాట్లాడుతూ పిఆర్టియు సంఘం తల్లి లాంటిదని సంఘ నీడలోనే కలిసికట్టుగా ఏదయినా సాధించుకోగలమని పేర్కొన్నారు. పిఆర్టియు వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఈ రోజు అనుభవిస్తున్న సౌకర్యాలు, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం లో 5 దశాబ్దాలుగా పిఆర్టియు కృషి మరువలేనిదని, సంఘ నీడలో ఎన్నో సాధించుకున్నామని పేర్కొన్నారు. .....సంఘ స్థాపన నుండి నేటివరకు రాజకీయ పార్టీలకు అనుబంధం గా లేకుండా ప్రభుత్వం తో సంధానంగా ఉంటూ......కేవలం ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష్యం గా పనిచేస్తూ రాష్ట్రం లోని అగ్రగామి సంఘం గా పి ఆర్ టియు. వెలుగొందుతుందని,ఇంతటి ఘనమైన చరిత్ర కలిగిన సంఘాన్ని మరింత పటిష్టం గా ముందుకు తీసుకెళ్లి సంఘం ఆధ్వర్యం లో ఉపాధ్యాయులకు మరెంతో మేలు జరిగేలా ఈ నాటి నాయకత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నంబూరి.కనకదుర్గ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సత్యనారాయణ, మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు దయాకర్ రావు, రామచంద్రయ్య, చిలుకూరు ఐజాక్, మహిళా అధ్యక్షురాలు నాగబత్తిని స్వప్న, గృహలక్ష్మి, జ్యోతి , విజయకుమారి, రూపా, కనకమ్మ , సౌజన్య, స్వర్ణలత , పిఆర్టియు బాధ్యులు మోహనరావు, బిక్షారావు చంద్రశేఖర్ రెడ్డి,సీతారామారావు, జె.సత్యనారాయణ, నాగమల్లేశ్వరాచారి, యల్లయ్య, యమ్.దయాకర్, రవికుమార్, జకీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని పీవీ కి భారత రత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం (సూర్య బ్యూరో) :** దేశ ఆర్థిక రంగ పితామహుడు, తెలంగాణ బిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర సన్మానం భారతరత్నను ప్రకటించడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు.దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పీవీ అని, సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడని అన్నారు. పీవీ సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానికి భారతరత్న ఇవ్వాలని అనేక మార్లు బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరిన విషయం గుర్తు చేశారు.దేశ రాజకీయాల్లో ఉన్న వ్యక్తులకు పీవీ స్ఫూర్తిదాయకమని, వారికి భారతరత్న ప్రకటించడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి మాజీ మంత్రి పువ్వాడ ధన్యవాదాలు తెలియజేశారు.



## వెట్టి చాకిరి బాల కార్మిక వ్యవస్థలను నిర్వీర్యం చేయాలి

### బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** బాలలను మహిళలను వెట్టి చాకిరి (బాండెడ్ లేబర్) బాల కార్మిక వ్యవస్థలను రక్షించి ఆ వ్యవస్థను కూకటివేళ్లతో సహ నిర్వీర్యం చేయాలని బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ భారతరాణి పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 9 జాతీయ బాండెడ్ లేబర్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినను ఇంకా కొందరు బాలలు మహిళలు కుటుంబాలు వెట్టి చాకిరి కార్మిక వ్యవస్థలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 1976లో ప్రభుత్వం తెచ్చిన అబోలిషన్ ఆఫ్ బాండెడ్ లేబర్ యాక్ట్-1976 వలన 31 జనవరి 2023 వరకు 315,305 మందిని ఈ వెట్టి చాకిరి వ్యవస్థ నుంచి రక్షించి సాధారణ జీవితాలను అందించారని తెలిపారు 2030 నాటికి ఈ వ్యవస్థను అంతం చేయడానికి ప్రభుత్వం తీక్షణంగా పనిచేస్తుందని ప్రతి ఒక్కరూ సహకరిస్తే త్వరలోనే అంతమైన వెట్టి చాకిరి వ్యవస్థను మనం చూడవచ్చని ఆకాంక్షను వ్యక్తం చేశారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక విభాగం బాధ్యులు



నరసింహారావు మాట్లాడుతూ బాలలను, మానవులను అక్రమ రవాణా చేసి వివిధ ప్రదేశాలలో వెట్టి చాకిరి కోపంలోకి నెట్టి వేయబడుతున్నారని కావున అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు అక్రమ రవాణా దారులు వివిధ రూపాల్లో ఉంటారని పిల్లలను మహిళలను బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఇంట్లో సమాచారం అందించి వెళ్లాలని హెచ్చరించారు ఏదైనా సమస్య ఉత్పన్నం అయితే వెంటనే డయల్ 100 ,112 1800-102-7222లకు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, ఏ హెచ్ టి.యు నరసింహ రావు, కౌన్సిలర్ వి రాజేష్ ఈ మాధవి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి భద్రం, ఉపాధ్యక్షులు రఘుబాబు ,బాధ్యులు బాలరాజు ,రంజాన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

### విప్లవ కమ్యూనిస్టుల ఐక్యతతో బలమైన ప్రజాఉద్యమాలు

## మార్చి 3న విప్లవ కమ్యూనిస్టుల ఐక్యత మహాసభ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 9)విప్లవ కమ్యూనిస్టు పార్టీల ఐక్యతతో ప్రజాసమస్యల పరిష్కారంలో బలమైన ప్రజా ఉద్యమాలకు చోటుదక్కనుందని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ కారేపల్లి,కామేపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్ అన్నారు. మార్చి 3,4,5 తేదిలలో ఖమ్మంలో జరిగే సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జాతీయ మహాసభల వాల్పోస్టర్లను కారేపల్లిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేదల అనేక సమస్యలు ఎదుర్కొంటున్న పాలకులకు పట్టటం లేదని,ఆధికారం కోసం ప్రజల మధ్య విభజనను సృష్టిస్తున్నారని విమర్శించారు.దేశం ఎదుర్కొంటున్న సమస్యలు,వాటికోసం మాస్ లైన్ తీసుకోని పోరాట ప్రణాళికలు జాతీయ మహాసభలలో చర్చింటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాపంథా సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్, డివిజన్ నాయకులు గుగులోతు తేజ నాయక్,వడ్డే వెంకటేశ్వర్లు, సత్తిరెడ్డి, తాటి పాపారావు,కోయిల శ్రీను రావుల నాగేశ్వరరావు,బాలు,రాములు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవం



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నేటికీ పి ఆర్ టి యు ఆవిర్భవించి 53 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ సుదీర్ఘ సమయంలో ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ప్రభుత్వాలతో సమన్వయం చేసుకొని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు గోవిందరాల కాంప్లెక్స్ పరిధిలో జరిగిన కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు అసోసియేట్ అధ్యక్షుడు ఎం మురళీధర్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ నాగిరెడ్డి నాయకులు టి వెంకన్న టి పవన్ హనుమంతరావు శశికళాధర్ సునీత లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు

# పి.వికి భారతరత్న ప్రకటించడంపై సంద్ర హర్షం



తెలుగుజాతి ముద్దుబిడ్డ,మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించటం పట్ల సంద్ర వెంకట వీరయ్య శుక్రవారం హర్షం వ్యక్తం చేసి, భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.తీవ్రవాదాన్ని రూపుమాపి, సాంకేతికతకు బీజం పోసి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి.పివి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసి ,భారత దేశానికి 9వ ప్రధానిగా పనిచేసిన పివి ఎందరికో ఆదర్శమన్నారు. భారతరత్న ప్రకటించటం అభినందనీయమన్నారు. తెలుగువారు ప్రధానమంత్రి కావాలని నాడు ఎన్టీఆర్ , పి.వీ నరసింహారావుపై నంద్యాలలో అభ్యర్థిని ప్రకటించకుండా గౌరవించారన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డకు ఇంతటి గౌరవం దక్కడం గర్వించదగ్గ విషయమన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు . పరిపాలనలో తనదైన ముద్రలు వేసి,

సంక్షేమ రంగాన్ని సృష్టించి దేశ రాజకీయ చరిత్రలోనే బలమైన ముద్ర వేసిన ఎన్.టి రామారావుకు పార్లమెంటు సమావేశాల ముగింపు లోపు భారతరత్న ఇచ్చి గౌరవించాలని కేంద్ర ప్రభుత్వాన్ని, భారత ప్రధాని మోడీకి సంద్ర విజ్ఞప్తి చేశారు.

**ఎన్.టి.ఆర్ కి భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి**

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :బహుభాషా కోవిదుడు,

# పీవీ కి భారత రత్నతో తెలంగాణా సమాజం గర్విస్తుంది

**కేసీఆర్ సర్కార్ లోనే పీవీ కి సముచిత స్థానం**

**పీవీ కి భారత రత్న అడిగింది బీఆర్ఎస్ పార్టీనే**

**పీవీకి భారత రత్న ఇవ్వడం పట్ల ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం**



ఖమ్మం సూర్య ప్రతినిధి : అద్భుతమైన పరిపాలనా ఆర్థిక సంస్కరణలతో తెలంగాణా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన తెలంగాణా ముద్దుబిడ్డ పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం యావత్ తెలంగాణా సమాజం గర్విస్తుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జీవితాంతం రైతు సంక్షేమం కోసం కృషి చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కు కూడా భారత రత్న ఇవ్వడం పట్ల ఎంపీ నామ సంతోషం వ్యక్తం చేశారు. పీవీ కి భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణా అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని నామ గుర్తు చేశారు. పీవీ తెలంగాణా ముద్దు బిడ్డ అని, ఆయన్ని భారత రత్న తో గౌరవించాలని గతంలో కేసీఆర్ కోరారని నామ పేర్కొన్నారు. ఈ విషయమై లోక్ సభలో పలుమార్లు ప్రస్తావించడం జరిగిందని అన్నారు. పీవీ కి భారత రత్న ఇవ్వాలని మొదటిసారి డిమాండ్ చేసింది బీఆర్ఎస్ పార్టీనేనని నామ అన్నారు. ఆయనకు కేసీఆర్ సర్కార్ సుముచిత స్థానం కల్పించి ఆయన వర్ధంతి, జయంతి ని కూడా నిర్వహించిందని, ఏడాది పాటు పీవీ శత జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని నామ తెలిపారు. కేసీఆర్ ప్రతిపాదన మేరకు కేంద్రం పీవీ స్మారక తపాలా బిళ్ళ విడుదల చేసిందన్నారు. పీవీ కుటుంబ సభ్యులకు ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. పీవీ ప్రధానిగా అన్నింటా తనదైన ముద్ర వేశారని అన్నారు. పీవీ తెచ్చిన ఆర్థిక సంస్కరణలు ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించి , దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయించాయ ని కొనియాడారు. విదేశాంగ విధానాన్ని నూతన పథంలో నడిపించిన పీవీ దేశాన్ని అజయమైన శక్తిగా మార్చారని అన్నారు. దేశం వేగవంతమైన వృద్ధిని సాధించడం వెనుక పీవీ ఆర్థిక సంస్కరణలు కీలక పాత్ర వహించాయని నామ పేర్కొన్నారు.ఖ

# 10 సంవత్సరాల తర్వాత అధికారం శాశ్వతం కాదని గుర్తుకు వచ్చిందా?

## - అధికారులను వేధించింది నిజం కాదా?

## - బిఆర్ఎస్ నేతలకు సిపిఐ నేత దండి సురేష్ సూటి ప్రశ్న



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : అధికారం ఎవరికీ శాశ్వతం కాదని 10 సంవత్సరాల కాలం తరువాత బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవడం శుభ పరిణామం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విషయం మనదాకా వచ్చిన తర్వాత జ్ఞానోదయం కలగడం పట్ల బిఆర్ఎస్ నేతలకు అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంది అంటూ మీరు చేసే ప్రకటనలు ప్రజల్లో అపహాస్యం కాకుండా చూసుకోవాలని హితవు పలికారు. శుక్రవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని చిన్న స్థాయి ఉద్యోగులైన అంగన్వాడి, ఆశా, గ్రామదీపికలను మీ గ్రామ స్థాయి నాయకులు పైకంపితులు చేసిన విషయం వాస్తవం కాదా అన్నారు. దళితులను పరుష పదజాలంతో దూషించారని మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు ఓ దళిత మహిళా ఉద్యోగిని పరుష పదజాలంతో దూషించి వేధించిన మీ నాయకుడిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు.పదేళ్ల కాలంలో ప్రతిపక్ష పార్టీల పట్ల పాలేరు నియోజక వర్గంలోని బిఆర్ఎస్ నేతలు అనుసరించిన వైఖరి ఏమిటో గుర్తుకు తెచ్చుకుని విమర్శలు చేస్తే బాగుంటుందన్నారు. రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార దుర్వినియోగం, అరాచకం పరాకాష్టకు చేరిందన్నారు. విపక్ష నాయకులపైన అన్యాయంగా ఎస్సీ, ఎస్టి, అట్రాసిటీ కేసులు నమోదు చేయించి హత్యాయత్నం నేరాల క్రింద కేసులు నమోదు చేయించి బెదిరింపులు, దౌర్జన్యాలు బిఆర్ఎస్ నాయకులు చేసింది నిజం కాదా అని సురేష్ ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యాలయాలను బిఆర్ఎస్ కార్యాలయాల్లా మార్చి బిఆర్ స్వేతర పార్టీలకు చెందిన వారు ప్రభుత్వ కార్యాలయాలకు రావాలంటేనే భయపడే పరిస్థితిని సృష్టించింది ఎవరన్నారు. అంగన్వాడీ, దళారులను రక్షించేందుకు అధికారులను పరుష పదజాలంతో దూషించిన ఘటనలు పాలేరు నియోజక వర్గ ప్రజలు మరిచిపోలేదన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో ఒక దళిత మహిళా ఉద్యోగిని పరుష పదజాలంతో దూషించి వేధింపులకు గురి చేసి ఆ ఉద్యోగి ఆత్మహత్య ప్రయత్నం చేస్తే ఇప్పుడు నీతులు చెబుతున్న బిఆర్ఎస్ నాయకులు వేధింపులకు కారణమైన నాయకునిపై ఏ చర్యలు తీసుకున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టి బలవంతంగా కేసును వెనక్కు తీసుకునేలా అధికారాన్ని ఉపయోగించలేదా అని సురేష్ ప్రశ్నించాడు. ఇది ఒక ఉదాహరణ మాత్రమేనని ఇటువంటి ఘటనలు కొకొల్లలని ఆయన అన్నారు. అధికారం శాశ్వతం కాదని చట్టాలను గౌరవించడం పార్టీ నాయకులకు నేర్పాలని ఆయన సూచించారు. ఏ పార్టీయైనా అధికార దుర్వినియోగం చేస్తే కమ్యూనిస్టులుగా సహించబోమన్నారు. తప్పొప్పులను చట్ట పరిధిలో విచారణ చేయడానికి తమకు అభ్యంతరం లేదని అవినీతి, అరాచకత్వం దౌర్జన్యాల పైన చట్ట పరంగా విచారణ జరగాలని సిపిఐ కోరుకుంటుందన్నారు. బిఆర్ఎస్ నాయకులకు ఇప్పటికైనా చట్టం, అధికార యంత్రాంగం యొక్క విధులు, పరిధి గుర్తుకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తే సిపిఐ తమ పరిధిలో పోరాటం సాగిస్తూనే ఉంటుందని సురేష్ తెలిపారు.

**భారతదేశానికి బీజేపీ మతతత్వ పోకడలతో ముప్పు..**

# శ్రామికుల సమస్యలపై సార్వత్రిక సమ్మె



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి 9)బీజేపీ మతతత్వ పోకడలతో దేశానికి తీవ్ర ముప్పు రానుందని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు.శుక్రవారం కారేపల్లిలో గాదె లక్ష్మీనారాయణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తోట రామాంజనేయులు మాట్లాడుతూ మోడా తన అసమర్ధతను కప్పిపుచ్చుకోవటానికి,నిరుద్యోగం,ధరల పెరుగుదల,పేదరికం నుండి ప్రజల దఅష్టి మరల్చడానికి రామాలయ ప్రారంభోత్సవం,అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ముందుకు తెచ్చారన్నారని విమర్శించారు.బీజేపీ 10 ఏండ్ల పాలనలో దేశ ఆర్థిక స్థితి,పలుకుబడి దిగజారి పోయిందన్నారు.బీజేపీ నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని,శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయి ప్రపంచంలోని 125 దేశాల్లో ఆకలిలో భారత్ 111వ స్థానంలో చేరిందన్నారు. శ్రామికుల సమస్యలపై ఈనెల 16న జరగున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల సీపీఐ కార్యదర్శి బోళ్ళ రామస్వామి, నాయకులు చెరుకూరి నరసయ్య,చింతల హనుమంతు,వాంకుడోతు కౌసల్య, ఇస్లావత్ బావుసింగ్,నూకల వీరయ్య, కనకరాజ్,అడ్డగోడ రమేష్,తురక మల్లేష్, కొండా రమేష్ తదితరులు పాల్గన్నారు.

# గ్రామాల్లో డిప్యూటి సిఎం క్యాలెండర్‌ల పంపిణీ



అశ్వారావుపేట రూరల్,(మేజర్‌న్యూస్)– తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల ముఖ చిత్రాలతో రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పంపిణీ చేశారు. నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు ఆద్వర్యంలో గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రావడానికి బట్టి విక్రమార్క దంపతుల కృషి చిరస్మరణీయమని అంతేకాకుండా నందిని విక్రమార్క సైతం అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి చేయూతనిచ్చారని అన్నారు. ఇటువంటి నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండడం ప్రజలకు మేలుకరమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం హోదా కల్పించారని నందిని విక్రమార్కను సైతం రానున్న రోజుల్లో ఉన్నత స్థానంలో ప్రజలు చూడాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, జల్లిపల్లి దేవరాజ్, తగరం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పివికి భారతరత్న రావడం హర్షం వ్యక్తం చేసిన మెచ్చా



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)– తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న దక్కడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మాజీఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన పరిపాలన ఆర్థిక సంస్కరణలతో తెలంగాణ ఖ్యాతికి ఖండాంతరాలకు చాటిన పివికి భారతరత్న ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన డిమాండ్ ను గౌరవించి పివి నర్సింహరావుకు భారతరత్న ఇవ్వడం పట్ల కేంద్ర ప్రభుత్వానికి, భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేసిన కేసీఆర్‌కి ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతిలో 100% ఫలితాలు సాధించాలి

**– డీఈఓ వెంకటేశ్వర చారి**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లకు డీఈవో వెంకటేశ్వర చారి సూచించారు. శుక్రవారం పినపాక మండలంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు వార్షిక ప్రణాళిక వివరాలు పాఠశాల హెడ్మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి, వారి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వార్షిక ప్రణాళికలో తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి



**–మాజీ కేంద్రమంత్రి.**

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ పార్టీతోనే దేశంతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని మాజీ కేంద్ర మంత్రి పోరిక .బలరాం నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తారన్నారు.మహబూబాబాద్ పార్లమెంటు స్థానం నుండి తానే పోటీలో ఉంటానని ఆశాభావము వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేశానని, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీగా టిక్కెట్ తనకే వస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవనాయక్,గుండా నరసింహారావు, నర్సింగ్ లక్ష్మయ్య, కె.నర్సయ్య, టేకులపల్లి మాజీ సర్పంచ్ బోడ సరిత, రెడ్యా, సంజయ్, బోడ మంగీలాల్ నాయక్, మూడ్ గణేష్, భూక్య ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్య తోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**– సాహితి కళాశాల డైరెక్టర్ ఎం సి నాగిరెడ్డి**

**– కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు**






ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– విద్యార్థుల చక్కని భవిష్యత్తుకు విద్యతో పాటు క్రమశిక్షణ కూడా చాలా అవసరమని, తద్వారా వారు ఉన్నత శిఖరాలను అవరోధించవచ్చునని సాహితీ కళాశాల డైరెక్టర్ ఎం సి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సాహితీ కళాశాల ఫేర్వెల్ డే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు తమ శక్తియుక్తులతో ఏ స్థాయికి ఎదిగినప్పటికీ కన్న తల్లిదండ్రుల రుణాన్ని మాత్రం మర్చిపోకూడదని ఆయన సూచించారు. కష్టపడి చదివి కళాశాలకు, కన్న తల్లిదండ్రులకు, ఊరుకు మంచి పేరు తేవాలని ఆయన హితవు పలికారు. అనంతరం వేదికపై విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముకుందాపురం విశ్వశాంతి హై స్కూల్ ప్రిన్సిపల్ తుమ్మలపల్లి ప్రసాద్, ఇల్లందు మార్గదర్శిని హై స్కూల్ ప్రిన్సిపాల్ అర్వపల్లి రాధాకృష్ణ, సాహితి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

–ఉర్రూతలూగించిన విద్యార్థినుల నృత్యాలు

ఫేర్వెల్ డే సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల కు చెందిన విద్యార్థులు తాము నేర్చుకున్న నృత్యాలతో తోటి విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా వేదికపై వారు చేసిన వివిధ రకాల సాంప్రదాయ నృత్యాలు చూపరుల మనస్సులను కూడా ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల యజమాన్యం ఏర్పాటు చేసిన విందును ఆరగించి వెళ్లారు.

## చేయూత ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థికసాయం



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రమైన బూర్గంపాడు కు చెందిన కొండా సురేంద్ర అనారోగ్యంతో అవయవాలు దెబ్బతిని ఖమ్మం ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సురేంద్ర వైద్యఖర్చుల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో చేయూత ట్రస్టు యువకుని వైద్యం నిమిత్తం చేయూత అందించేందుకు ముందుకువచ్చింది. ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గాదె నర్సిరెడ్డి, ఎర్రావుల శివ, సెనగ మల్లేశ్వరరావు, కైపు రామచంద్రారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, కామిరెడ్డి వెంకట్రామిరెడ్డిలతో కలిపి పది వేలు, శివ వెయ్యి కలిపి మొత్తం రూ.11వేలు సేకవరించి బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులకు ఆర్థికసాయంగా అందించారు. ఆర్థికసాయం అందించిన ట్రస్టు బాధ్యులను గ్రామపెద్ద తోకల సతీష్, సురేంద్ర కుటుంబసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని టీ.కొత్తగూడెం గ్రామానికి చెందిన చేట్టిపల్లి సేమన్స్ (30) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి, మృతుని కుటుంబ సభ్యులకు దహన ఖర్చు నిమిత్తం రూ 5000లు ఆర్థిక సహాయన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దామోదర్ రెడ్డి పేద ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. ఈకార్యక్రమంలో జక్క వెంకన్న, జర్రిపోతుల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు పాడి హేమంత్ రెడ్డి, దొడ్డ వర ప్రసాద్, చీటిమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను బలపర్చండి- ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్





అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)–రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను బలపర్చాలని వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి బక్క జడ్సన్ కోరారు. శుక్రవారం అశ్వారావుపేటలో సమావేశం నిర్వహించి ఉద్యోగులను, వైద్యులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున తాను పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ సభ్యులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ చైర్మన్ బక్క జడ్సన్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రంలో కాలేశ్వరం పేరుతో లక్షలాది కోట్ల రూపాయలను దోచుకున్నదని అన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఎన్నో విధాలుగా మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు అధికారంలో ఉండి కొందరు అవినీతి అధికారులతో రాష్ట్రంలో ఖజానాను ఖాళీ చేసి అప్పులపాలు చేశారని పేర్కొన్నారు. పలు అంశాలపై నాటి నుండి పోరాడుతున్న నేను రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేయుటకు మీ ముందుకు వస్తున్నానని ప్రశ్నించే గొంతుకను బలపరచాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై చర్చలు జరగాలని, దోషులను శిక్షించాలని అన్నారు. నాయకుని నుండి ప్రజా సేవలో ఉంటూ సామాజిక న్యాయం కోసం ప్రజా సమస్యల పట్ల నాటి నుండి నేటి వరకు ప్రశ్నించే గొంతుకగా పోరాటం చేస్తూ గత పదేండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాలను కొల్లగొట్టి పాలించిన పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై అవినీతి అక్రమాలపై మెడలు వంచి ఉద్యమిస్తూ నేటి వరకు అదే రీతిలో ప్రజా ఉద్యమ నాయకునిగా ప్రశ్నించే గొంతుకగా పనిచేస్తున్నానని అన్నారు. శాసనమండలిలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి కోసం నా ప్రత్యేక ఎజెండా ఉంటుందని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

# మార్చి 3 న జరిగే బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – పిసిసి సిపిఐ (ఎంఎల్), సిపిఐ (ఎంఎల్)ఆర్ఐ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా మూడు పార్టీలు కలిసి ఐక్యమవుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహణ కొరకు విడుదల చేసిన పోస్టర్ ను శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, పార్టీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈ సం శంకర్ లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అమలుపరుస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని అన్నారు. అధికారంలోకి రాకముందు బ్లాక్ మనీ బయటికి తీస్తామని, ప్రతి భారతీయ పౌరుడి అకౌంట్లో 15 లక్షలు వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలకు నమ్మబలికి అధికారం చేజెక్కించుకున్న తర్వాత భారత రాజ్యాంగంలోని జీవో 370, 5వ ఆర్టికల్ లాంటి అనేక చట్టాలను తొలగించిన చరిత్ర బిజెపి ప్రభుత్వానికి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తిరిగి అధికారంలోకి రావడానికి భారతదేశ ప్రజల మధ్య మతం అనే చిచ్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తుందని అన్నారు. రానున్న పార్లమెంటరీ ఎన్నికలలో దేశ ప్రజలు బిజెపి ప్రభుత్వానికి అధికారం ఇస్తే వెనకబడిన కులాలకు సంబంధించిన అనేక చట్టాలను రద్దు చేసే దుర్మార్గమైన చర్య చేపట్టబోతున్నారన్నారు. భారత విప్లవోద్యమంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా నూతన సిద్ధాంతాన్ని ధైర్యంగా చెప్పుకొని ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ(ఎంఎల్) ప్రజా పందాను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. దేశంలోని విప్లవకారులు ప్రజా పందా తీసుకున్న నూతన సిద్ధాంతాన్ని అధ్యయనం చేసి బలమైనటువంటి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. అందులో భాగంగా పిసిసి సిపిఐ (ఎంఎల్), సిపిఐ(ఎంఎల్)ఆర్ఐ పార్టీలు కలిసి ఐక్యం అవుతున్నామని ఈ సందర్భంగా మార్చి మూడో తారీఖున ఖమ్మం నగరంలో వేలాది మందితో జరిగే యూనిటీ బహిరంగ సభకు ప్రజలు అత్యధిక సంఖ్యలో తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతోగు మాజీ సర్పంచ్ ఈసం చంద్రయ్య, గుండాల మాజీ ఉప సర్పంచ్ ధరావత్ ఆల్యా, పార్టీ జిల్లా, డివిజన్, మండల నాయకులు పాయం వెంకన్న, పూనెం మంగయ్య, ఈసం సింగన్న, ఈసం కృష్ణ, కోడూరు జగన్, యనగంటి గణేష్, సనప కుమార్, మోకాళ్ళ ఆజాద్, కుంజ రమేష్, ధరావత్ మోహన్, దుగ్గి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అరేం సాయమ్మకు ఘనంగా నివాళులర్పించిన న్యూ డెమోక్రసీ నేతలు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరేం నరేష్ మాతృమూర్తి అరేం సాయమ్మ ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది. అరేం సాయమ్మకు శుక్రవారం న్యూ డెమోక్రసీ నేతలు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ తన కుమారుడు నరేష్ అజ్ఞాత జీవితం గడుపుతున్న క్రమంలో తన కుమారుని జాడ చెప్పమని పోలీసులు అనేక విధాలుగా చిత్రహింసలు పెట్టినప్పటికీ ఎంతో గుండె ధైర్యంతో విప్లవ ఉద్యమానికి సహకరించిందని అలాంటి అమ్మ చనిపోవడం విప్లవోద్యమాలకు ఎంతో నష్టమని అన్నారు. అరేం సాయమ్మకు నివాళులర్పించిన వారిలో న్యూ డెమోక్రసీ నాయకులు,గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, గడ్డం లాలయ్య, బత్తిని సత్యం, ఎస్కే అజ్గర్, ఈసం కృష్ణన్న, గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, అరేం లక్ష్మీనర్సు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ పార్టీల మహాసభల విజయవంతం చేయండి

– ప్రచార గోడ పత్రికలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.




ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పిసిసి (సిపిఐ ఎంఎల్), (సిపిఐ ఎంఎల్) ఆర్ఐ, (సిపిఐ ఎంఎల్) ప్రజాపందా విప్లవ పార్టీల ఐక్యత సందర్భంగా ఖమ్మం జిల్లాలో మార్చి 3,4,5 తేదీలలో జరుగు భారీ బహిరంగ సభను మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్టు భవనంలో మహాసభకు ముద్రించిన వాల్పోస్టర్లను ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ భారత దేశ కమ్యూనిస్టు చరిత్రలో కమ్యూనిస్టులు చీలిపోవడమే చూసామన్నారు. కానీ నేడు దానికి భిన్నంగా ఈ దేశంలో గురుతర బాధ్యత కలిగిన సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపందాతో పాటు పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐఎంఎల్ ఆర్ఐ, విప్లవ పార్టీలు సంవత్సరం కాలం పాటు చర్చించుకుని కార్యక్రమం, పంద, నిబంధనవళి, చర్చించుకుని ఒకే అభిప్రాయం కలిగిన ఈ మూడు పార్టీలు భారతదేశంలో విప్లవ పంథా విజయవంతనికి ఐక్యంగా యూనిటీ మహాసభను నిర్వహించు కొనుటకు ముందుకు వచ్చామన్నారు. దీనిలో భాగంగా ఖమ్మం జిల్లాలో మార్చి 3, 4, 5 తేదీలలో సభలు జరుపుతున్నామని ఈ సభలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని విప్లవ అభిమానులు, ప్రజలు, సానుభూతిపరులు ఈ మహాసభలను విజయవంతం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కు పార్టీ జిల్లా నాయకులు మాచర్ల సత్యం, బుర్ర వెంకన్న, ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి పృథ్వి, పాయం వెంకన్న, వేముల గురునాథం, మున్సిపల్ నాయకులు దుర్గం మహేష్,ముకుందం, సంపత్, నందు,బాలాజీ,పప్పు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల పెండింగ్ లో ఉన్న పారితోషకాలు తక్షణమే చెల్లించాలి .





–తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఆశ వర్కర్ల పెండింగ్ లో ఉన్న పారితోషకాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంవి అప్పారావు డిమాండ్ చేసారు. శుక్రవారంకలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో అప్పారావు మాట్లాడారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు డిసెంబర్, జనవరి రెండు నెలల పారితోషకాలు ఇంకా రాలేదనీ, గతంలో ప్రతి నెల రెండో తేదీన పారితోషకాలు ఆశ వర్కర్ల అకౌంట్లో పడేవిన్నారు. రెండు నెలలు దాటిన ఆశ వర్కర్లకు నేటికీ పారితోషకాలు ఆశ వర్కర్ల అకౌంట్లో పడటం లేదనీ అవేదన వ్యక్తం చేశారు. పారితోషకాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబాల అవసరాల కోసం అప్పుచేసి బతకవలిసిన దుర్భర పరిస్థితి రాష్ట్రంలో ఆశ వర్కర్లకను నెట్టివేయబడుతున్నారన్నారు . వీరంతా మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వీరికి నేటికీ కనీస వేతనం లేదనీ ,కనీసం ఫిక్స్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదనీ, ప్రభుత్వం చెల్లిస్తున్న జీతం చాలీచాలని అతి తక్కువ పారితోషకాలు మాత్రమే అన్నారు. ఒకవైపు నిత్యవసర వస్తు ధరలు ఆకాశన్నంటుతున్నయని , మరోవైపు పండుగలు వేళ లో పారితోషకాలు సకాలంలో రాకపోతే ఎలా బతకాలి అనేది ఆశా వర్కర్ లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన విధంగా ప్రతినెల రెండవ తేదీన ఆశలకు పారితోషకం చెల్లించాలన్నారు. పారితోషకం లేని అభయాహస్తం, మహాలక్ష్మి తదితర ప్రభుత్వ అదనపు పనులు ఆశలతో చేయించకూడదని, ఏఎంసీ డెలివరీలను పేరుతో టార్గెట్ పెట్టి ఆశలను భయభ్రాంతులకు గురి చేస్తున్న విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. సమ్మె సందర్భంగా అక్టోబర్ 9 అధికారులు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ టియూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్, గద్దల శీను, సహాయ కార్యదర్శి కే సత్య ,ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఝాన్సీ, కార్యదర్శి ధనలక్ష్మి, జయ, రుక్మిణీ, హేమ, సుశీల, భాగ్య, రమణ, పుష్ప, ఎస్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యస్.పిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు జి.యం



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కోత్తగుడెం జిల్లా పోలీసు సూపరిండెంట్ బి.రోహిత్ రాజ్ ని సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏరియా జి.యం ఇల్లందు ఏరియాలోని గనుల వివరాలను, రోజువారీ బొగ్గు ఉత్పత్తి వివరాలను తెలియజేశారు. అనంతరం ఈ నెల 15 న ప్రాజెక్ట్ ఆఫీస్, కోయగూడెం నందు వార్షిక ఉత్పత్తి 2.0 మిలియన్ టన్నుల నుండి 3.0 మిలియన్ టన్నులకు పెంచినందున పర్యావరణ, అడవి, వాతావరణ మార్పు మంత్రి శాఖ (ఈసి) నుండి అనుమతి కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సభ వివరాలను జి.ఎం.గారు యస్.పి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జి.యం మల్లారపు మల్లయ్య, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అంజిరెడ్డి, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ కిశోర్, సెక్యూరిటీ గార్డ్ రతన్ కుమార్ పాల్గొన్నారు.

# సబ్సిడీ కొరకు గ్యాస్ కనెక్షన్‌ల ఇంటింటి సర్వే.. ఆర్డీఓ శిరీష



చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి శుక్రవారం సర్వే నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఇటీవల జరిగిన ప్రజా పాలన 6 గ్యారంటీల గ్రామసభలలో గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల యొక్క గ్యాస్ కనెక్షన్ కన్స్యూమర్ ఆన్లైన్ ప్రక్రియ ఇంటింటి సర్వేలో భాగంగా అన్ని గ్యాస్ కనెక్షన్ల ఇంటింటి సర్వే యొక్క టీమ్ లను రెవెన్యూ డివిజనల్ అధికారిని శిరీష విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఎన్‌కెనగర్ కాలనీ గ్రామపంచాయతీలను సందర్శించి పరిశీలించారు అనంతరం గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల యొక్క ఇంటింటికీ తిరుగుతూ ఆన్లైన్ చేయు విధానంను సెక్రటరీలను ఆన్లైన్ చేయు విధానమును అడిగి తెలుసుకుని వారు కూడా కొన్ని ఆన్లైన్ చేసినట్లు తెలిపారు ఈ ఆన్లైన్ నిన్న ఈ రోజు సాయంత్రం కల్లా ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలని ఆర్డిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు బి.భూమిక, బొంతు బాబురావు, గ్రామపంచాయతీ సిబ్బంది, బిల్ కలెక్టర్‌లు సురేష్, వంశీ, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి....



**– ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాసంస్థల్లో లింగ వివక్షత అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. సెమినార్ కు జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం.జ్యోతి హాజరై మాట్లాడుతూ అమ్మాయిలు సైన్స్, ఇంజినీరింగ్, మెడికల్, టెక్నాలజీ రంగాల్లో రాణించాలన్నారు. విద్యా సంస్థల్లో, ఇతర పని ప్రదేశాల్లో విద్యార్థినీలు, మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. భారతదేశంలో ఎక్కడ నివసిస్తున్న వారైనా అమ్మాయిలు, అబ్బాయిలలో ఇళ్లల్లోనూ, సమాజంలోనూ లింగ అసమానతలు చూపిస్తుంటారన్నారు. బాలికలు స్వేచ్ఛగా తిరగడానికి, వారి పని, విద్య, వివాహం, సామాజిక సంబంధాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే వారి సామర్థ్యంపై విస్తృతమైన పరిమితులను సమాజం విధించిందన్నారు. ఆడపిల్లలు బాల్యవివాహాలు, ఇంటిపని, చదువులేకపోవడం, దోపిడీ, హింస, లైంగిక వేధింపులకు గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో లింగ వివక్షత వ్యతిరేకంగా పోరాడాలన్నారు. లింగ సమానత్వంకై, ఐక్యతకై పని చేయాలన్నారు. అమ్మాయిలు చదువుల్లో రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శారద అన్నారు. చదువులతో పాటు సమాజ గమనం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి వీరభద్రం, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు,సందీప్, నాగకృష్ణ, జిల్లా నాయకులు రామ్ చరణ్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే చక్కని ఫలితాలు మీవే

**– ఐటీసీ బి.పి.ఎల్ జి.ఎం పి.శ్యామ్ కిరణ్**

భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్) – కష్టపడితే చక్కని ఫలితాలు మీవేనని ఐటీసీ బిపిఎల్ జనరల్‌మేనేజర్ (హెచ్.ఆర్) పి.శ్యాంకిరణ్ పేర్కొన్నారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలికలు ప్రణాళిక ప్రకారం విద్యనభ్యసించాలని సూచించారు. తమ తమ మార్కులు ఎలా వస్తున్నాయో చూసుకొని, ఎలా చదివితే మరిన్ని మార్కులు వస్తాయనేది ప్లాన్ చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదని తెలిపారు. ఐటీసీ సంస్థ తరఫున కష్టపడే పిల్లలకు సహకారం అందజేస్తామని వెల్లడించారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు ఐఐటి, ఎన్ఐటీ సీట్లు సాధించటం గొప్పదైన విషయమన్నారు. వీరికి చక్కని శిక్షణ ఇస్తున్న ప్రిన్సిపాల్, స్టాఫ్‌ను అభినందించారు. ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... గిరిజన గురుకుల విద్యా సంస్థకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ కొనసాగుతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు మాట్లాడుతూ... గిరిజన పిల్లలకు సహకరిస్తున్న ఐటీసీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల టీచర్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినిలు తదితరులు



# నిరుద్యోగులైన గిరిజన యువతకు ట్రైకారు సబ్సిడీ రుణాలు అందజేయాలి

**– భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ ఆదేశాలు....**



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజన యువతి, యువకులకు ట్రైకార్ ద్వారా సబ్సిడీపై రుణాలు అందించి, వారికి జీవనోపాధి కల్పించడానికి ట్రై కార్ కి సంబంధించిన యూనిట్లు త్వరితగతిన గ్రౌండ్ చేసి వారికి త్వరలో సబ్సిడీ రుణాలు అందే విధంగా సంబంధిత ఎంపీడీవోలు, బ్యాంకర్స్, చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీడీవోలు మరియు బ్యాంకర్స్ తో ట్రైకార్ యూనిట్లు గ్రౌండింగ్ పై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రై కార్ ద్వారా గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి, వివిధ రకాల రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని గ్రౌండింగ్ చేయడంలో సంబంధిత ఎంపీడీవోలు, బ్యాంకర్స్, ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన హెచ్చరించారు. అర్హులైన ప్రతి యూనిట్ దారులకు ట్రైకార్ కు సంబంధించిన యూనిట్లు త్వరగా గ్రౌండ్ చేయాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత లబ్ధిదారులు నష్టపోయే అవకాశం ఉన్నందున యూనిట్లు ఒక వారం లోపల గ్రౌండ్ చేసి దానికి సంబంధించిన ప్రతిపాదనలు త్వరగా తన కార్యాలయానికి పంపించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిటిఆర్ ఓఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఎస్ ఓ కార్యాలయం సిబ్బంది రాజేష్, రామ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 16 న దేశవ్యాపిత గ్రామీణ బందును జయప్రదం చేయండి

**-సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ.**



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం కార్మిక,కర్షక,వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బందు సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని, సంగటిత అసంగటిత రంగంలో పనిచేసే కార్మికులందరూ పాల్గొని కార్మిక, కర్షక ,శక్తి, సత్తా చూపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి విజ్ఞప్తి చేశారు. ఇల్లందు ఏలూరి భవన్ లో రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నబి పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు తెచ్చారని వీటివల్ల కార్మికుల హక్కులు కాలరాయ బడుతున్నాయన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసి నట్లు ప్రకటించిన నరేంద్రమోడీ వాటినే నేటికీ అమలు చేస్తున్నరని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతుల పొట్టలు కొట్టి కార్పోరేట్ శక్తులైన అదాని, అంబానిలకు ఊడిగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సమ్మె జయప్రం చేయడం ద్వారా బిజేపి ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నామ రూపాలు లేకుండా చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సభలో ఈసం వెంకటమ్మ,తాళ్లూరి కృష్ణ, ప్రేమ్ సింఘ్, మరియా,హుస్సేన్, కుమారీ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్‌కి లబ్ధిదారులు ఎంపిక ప్రారంభం

**- నెలరోజుల పాటు కొనసాగనున్న లబ్ధిదారులు ఎంపిక...**

**- అర్హులైన వారందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్...**

**- భద్రాచలం విద్యుత్ శాఖ ఏడిఏ వేణు వెల్లడి....**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఉచిత విద్యుత్ పథకాన్ని అర్హులైన వారి వివరాలను విద్యుత్ శాఖ అధికారులు నమోదు ప్రక్రియ ప్రారంభించారు. పట్టణంలోని విద్యుత్ మీటర్ రీడింగ్ తో పాటు లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో పొందుపరిచేందుకు విద్యుత్ అధికారుల బృందం గురువారం భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో పర్యటించి నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు... అశోక్ నగర్ కొత్త కాలనీలో నిర్వహించిన లబ్ధిదారుల నమోదు ప్రక్రియలో భద్రాచలం విద్యుత్ శాఖ ఏడిఏ వేణు పాల్గొని విద్యుత్ వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు ఉచిత విద్యుత్ పథకానికి నేటి నుండి లబ్ధిదారుల ఎంపిక ప్రారంభిస్తున్నామని విద్యుత్తు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నేడు నివాస ప్రాంతంలో అందుబాటులో లేని విద్యుత్ వినియోదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనితెలిపారు... నేటి నుండి నెల రోజుల పాటు పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో కూడా లబ్ధిదారులు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని లబ్ధిదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో పాటు కరెంటు బిల్లు తీసుకొని వచ్చి విద్యుత్ శాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని సూచించారు... ఉచిత విద్యుత్ క్యాటగిరి 1 మీటర్లు మాత్రమే వర్తిస్తుందని, కేటగిరి 2 మీటర్లకు ఉచిత విద్యుత్తు ఆన్లైన్ చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు.... గత నెలలో నిర్వహించిన ప్రజా పాలనలో ఉచిత కోసం దరఖాస్తు చేసుకున్న వినియోగదారులు ప్రతి ఒక్కరు పైన తెలిపిన వివరాలతో విద్యుత్ అధికారుల వద్ద తమ పేర్ల నమోదు చేసుకోవాలని కోరారు. సొంతిల్లు లేకుండా అద్దెక ఇంట్లో ఉన్న లబ్ధిదారులు కూడా ఈ పథకం వర్తిస్తుందని ఏడిఏ వేణు స్పష్టం చేశారు.



# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న

**- హర్షం వ్యక్తం చేసిన జారే యువసేన నాయకుడు కాక రమేష్**



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత ప్రభుత్వం భారత రత్న ప్రకటించడం పట్ల మండల అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ యువసేన నాయకుడు కాక రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాక రమేష్ మాట్లాడుతూ 1957 వ సంవత్సరంలో తొలిసారి రాజకీయాలలో అడుగిడి శాసన సభ్యునిగా ఎన్నికై ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సేవలు అందించి దేశానికే వన్నె తెచ్చారన్నారు ఈ క్రంమలోనే ఆర్థిక శాఖలో తిరుగులేని చాణక్యుడిగా వ్యవహార శైలిని కనబరిచి దేశ ప్రజల మన్ననలు పొందేరన్నారు.

# కుంజా కృష్ణకుమారి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - మణుగూరు మండలం పగిడేరు ఎంపీటీసీ మాజీ సర్పంచ్ కుంజా కృష్ణకుమారి అనారోగ్యంతో మరణించారు. ఆమె భౌతిక కాయానికి సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కృష్ణకుమారి మరణం మణుగూరు ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి మహిళా ఉద్యమానికి తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. కృష్ణకుమారి పగిడేరు గ్రామ సర్పంచ్ గా పనిచేస్తూ మండలంలో చుట్టుపక్కల గ్రామాల్లో మహిళ ఉద్యమాల ద్వారా పార్టీ విస్తరణకు మంచి కృషి చేసిందని అన్నారు. నక్సలైట్ల దాడులు ఒకవైపు జరుగుతున్న ఏమాత్రం భయపడకుండా పార్టీ కోసం తమ ప్రాణాన్ని ఆనాడే ఫణంగా పెట్టి పనిచేస్తూ దాడులను సైతం తిప్పి కొట్టి కార్యకర్తలకు ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు. సిపిఎం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలుగా మహిళా సంఘం డివిజన్ బాధ్యతలు చూస్తూ మహిళా సమస్యలపై అనేక పోరాటాల నిర్వహించి మహిళలను పార్టీ వైపు తీసుకురావడానికి కామ్రేడ్ కృష్ణకుమారి ఎనలేని కృషి చేసిందని ఆయన అన్నారు రెండుసార్లు పగిడేరు ఎంపీటీసీగా ఒకసారి సర్పంచిగా పనిచేసిన క్రమంలో ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యాన్ని నిర్వహించడంలో ప్రజల మన్ననలు పొందిందని ఆయన అన్నారు ప్రస్తుతం పగిడేరు ఎంపీటీసీగా పని చేస్తూ మండలంలోని వివిధ ప్రజా సమస్యలను మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఎలుగెత్తి చాటేదని ప్రజాప్రతినిధి పదవిని అలంకారం కోసం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ అభివృద్ధి కొరకు ఉపయోగించిందని ఆయన కొనియాడారు. కష్టకాలంలో కమ్యూనిస్టు ఉద్యమం ఉన్నప్పుడు ఆటుపోట్లను సైతం లెక్కచేయకుండా దీరవనితలాగా ఉద్యమాన్ని నిలబెట్టడంలో కృష్ణకుమారి ధైర్య సాహసాలు ప్రదర్శించిందని ఒక మహిళగా ఆమె త్యాగం నేటి తరానికి ఆదర్శమన్నారు. కుంజ కృష్ణకుమారికి మృతికి సంతాపం తెలిపారు.వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే.రమేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి యం.జ్యోతి, యస్.లక్ష్మి, వాణి, తదితులున్నారు.

# విజయవంతం కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశం

**- కృతజ్ఞతలు ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**




కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - కొత్తగూడెం రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం ఐఎన్టియుసి ఆఫీస్ నందు జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం ఏరియాకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్‌ను నియమించడం జరిగిందన్నారు, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా: జి.సంజీవరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి జే.వి.ఆర్.ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, సి.హెచ్.పి, పి.వి.కే 5- షాఫ్ట్, జీ.కే.ఓ.సి.పి, ఆర్.సి.హెచ్.పి, ఏరియా వర్క్ షాప్, సివిల్, ఎస్.ఎన్.పి సి, జి.ఎం ఆఫీస్, ఏరియా స్టోర్స్, రెస్క్యూ, తదితర డిపార్ట్మెంట్స్‌ల నుండి వచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా 53వ పిఆర్టియు ఆవిర్భావ దినోత్సవం



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - పిఆర్‌టియు టిఎస్ 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగి వేడుకల్లో జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు పిఆర్టియు జెండాను ఆవిష్కరించారు. శుక్రవారం బాబుక్యాంప్‌లో గల ఎంఈఓ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి బి.రవి, 23 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధానకార్శి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్టియు అని ఎన్నో జీవోలు సాధించిన చరిత్ర సంఘాన్ని కొనియాడారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి సహకరిస్తూనే సమస్యల సాధనకు ఉద్యమానికి సంఘం సిద్ధమవుతుందని తెలిపినారు. ఐఆర్ పెంపు పిఆర్సి సిపిఎస్ రద్దు తో పాటు ప్రమోషన్లు బదిలీలు, స్కూల్ అసిస్టెంట్ రివ్యూలు వెంటనే పరిష్కరించారని చెప్పి డిమాండ్ చేసినారు. ఐఆర్పి కేజీబీవీ గురుకుల ఆశ్రమ పాఠశాల సింగరేణి పాఠశాల సిఆర్టి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేలాగా కృషి చేస్తామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు సంజీవరావు, సాయిబాబ, దేవ్ సింగ్, డి.వెంకటేశ్వర్లు, సాల్మన్, రామ్ రెడ్డి, సుధారాణి, జిల్లా బాధ్యులు జాంగిర్, షరీఫ్, నరసయ్య, దుర్గారాణి, సుధారాణి, బేబీ రాణి, శ్రీనివాసు, చంద్రశేఖర్, మండల బాధ్యులు రంజాన్వియా, చంద్రశేఖర్, కళావతి, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి వైస్‌ప్రెసిడెంట్‌గా రజాక్

**- నియామక పత్రాన్ని జిఎంకు అందచేత**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎండి.రజాక్ నియామక పత్రాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజుకు ఐఎన్టియుసి జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఆల్బర్ట్‌లు అందచేశారు. శుక్రవారం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ఆదేశానుసారం, కొత్తగూడెం ఏరియాకు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఎండి రజాక్ నియమాక పత్రాన్ని జిఎంకు అందచేశారు. ఈ సందర్బంగా జి.ఎం మాట్లాడుతూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, వి.కె ఓ.సి మైన్ త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రజాక్ ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డాక్టర్ జి.సంజీవరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్‌ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ కు కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# 50 తునికాకుల కట్టకు రూ.5 చెల్లించాలి.

**- సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా)**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 50 ఆకుల కట్టకు రూ.5 లు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో తునికి మోడెం వెంటనే కొట్టించాలని,టెండర్స్ పూర్తి చేయాలని, తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని కోరారు. ఇతర పనులకు 30 శాతం అదనంగా పెంచాలని, ఆకు సేకరణ సమయంలో వడదెబ్బ, క్రిమి కీటకాలు, అడవి జంతువుల బారినబడి గాయపడిన వారికి రూ. 5 లక్షలు., చనిపోయిన వారికి రూ 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. అదేవిధంగా పార్టీ అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఉదాసీనత వైఖరిగా వ్యవహరిస్తున్నదని గత బడ్జెట్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో రూ. 30 వేల కోట్ల తగ్గించి ఉపాధి కూలీల పొట్ట కొడుతున్నారన్నారు. రానున్న బడ్జెట్లో ఉపాధి కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎక్కువ నిధులు కేటాయించి ఉపాధి కూలీలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్-మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షం, జిల్లా నాయకులు అమర్లపూడి రాము, జాటోత్ కృష్ణ, నాయిని రాజు, నూపా భాస్కర్, నిమ్మల రాంబాబు, ఆజాద్, ప్రజా సంఘాల నాయకులు ధర్మా, పూనెం రమేష్, రామ్ చందర్, రాజశేఖర్, వేల్పుల రమేష్, నాగేశ్వరావులు పాల్గొన్నారు.



## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం.

– ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు.





పినపాక సూర్య (మేజర్ న్యూస్)–పినపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై ఎంపిటిసిలు, ప్రత్యేక అధికారులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు

పినపాక సూర్య (మేజర్ న్యూస్)–పినపాక మండలంలో గల 23 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టి, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపీఓ వెంకటేశ్వర రావు సూచించారు. శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని బోటి గూడెం, ఎల్జిరెడ్డిపల్లి, బయ్యారం, సీతంపేట, పినపాక గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ప్రభుత్వం ఆదేశించిన విధంగా అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం చేపట్టాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. అలాగే ప్రజాపాలన దరఖాస్తులలో 500 రూపాయల ఉచిత గ్యాస్ పథకాన్ని పొందడానికి సెక్రటరీలకు గ్యాస్ వినియోగదారుల సంఖ్య తెలియజేయాలని కోరారు. సెక్రెటరీలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెక్రటరీలు జైపాల్ రెడ్డి, జ్యోతి, అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నర్సరీల వేలంపాట ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించాం

– ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్...



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలంకు చెందిన హెచ్ఎన్ టిసి నర్సరీ, గరిమెళ్ళ పాడు, ప్రశాంత్ నగర్ జిపి, చుంచుపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెంలో ఉన్న నర్సరీలో ఫలసాయంలకు చెందిన చెట్లను నాలుగేళ్ళ కాలం వాటి సంరక్షణ, పోషణ, కాపలా పలసాయం పొందుటకు వేలంపాట ద్వారా ఎక్కువ పైకం కోడ్ చేసిన వారికి అప్పగించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ తెలిపారు. శుక్రవారం తన చాంబర్లో గరిమెళ్ళ పాడు హెచ్ఎంటిసి నర్సరీలో మామిడి తోట 882, సపోటా 66, నిమ్మ 87, కొబ్బరి 149 చెట్లు, అనగా 28.75 ఎకరాలలోని వాటి సంరక్షణ, పోషణ, కాపలా, ఫల సాయం, 15 ఫిబ్రవరి 24 నుండి 30 జూన్ 27 సంవత్సరం వరకు నర్సరీలోని కాపు పల సాయం పొందుటకు, పాల్వంచ మండలానికి చెందిన ఎస్.శ్రీనివాసరావు రూ.6,01000/– (ఆరు లక్షల ఒక వెయ్యి రూపాయలు)కు వేలంపాట ద్వారా సొంతం చేసుకున్నారన్నారు. మొత్తం ఆరుగురు వేలం పాటలో పాల్గొనగా ఎక్కువ పైకం కోడ్ చేసిన శ్రీనివాసరావుకు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ వేలం పాట ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, టెండర్ ప్రక్రియలో పాల్గొన్న సభ్యుల మనోగతాన్ని మరియు వారు టెండర్లో కోడ్ చేసిన పైకము ఆధారంగా అత్యధిక పైకము కోడ్ చేసిన వారికి ఈ నర్సరీ యొక్క పలసాయం పొందుటకు అప్పగించడం జరిగిందని, సదరు వేలం పాట ద్వారా దక్కించుకున్న నర్సరీ యొక్క బాగోగులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, ఏమాత్రం నర్సరీ పట్ల అజాగ్రత్త చూపెట్టిన సంబంధిత టెండర్ దారుని సభ్యత్వం రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, జిల్లా ఉద్యానవనాధికారి మరియన్న, ఐటీడీఏ ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, చుంచుపల్లి ఎంపీడీవో మంగమ్మ ,తాసిల్దార్ కృష్ణ, ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి ఆంగ్ల ఐపాస్ పుస్తకాన్ని ఆవిష్కరించిన డీఈవో

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్న్యూస్) – జిల్లా విద్యాధికారి కార్యాలయం కలెక్టరేట్ పాల్వంచలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలోపదవ తరగతి ఆంగ్లంలో 100% విజయం సాధించుటకు ఉపయోగపడే ఐపాస్ పుస్తకాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. పదవ తరగతి ఆంగ్లంలో అత్యధిక మార్కులు, 100% రిజల్ట్ సాధించుటకు ఐ–పాస్ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కొత్తగూడెం జిల్లా యూనిట్ను అభినందించారు. ఎల్టా జిల్లా అధ్యక్షులు షేక్ దస్తగిరి ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. జిల్లాలోని హై స్కూల్స్ ఆంగ్లం బోధిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులు ఈ ఐపాస్ పుస్తకాన్ని రిఫరెన్స్ గా తీసుకొని విద్యార్థులకు ఆంగ్లాన్ని సులభంగా బోధించవచ్చని, పదవ తరగతిలో ఆంగ్లంలో విజయం సాధించుటకు ఐపాస్ ను ఉపయోగించుకోవాలని ఆంగ్ల ఉపాధ్యాయులను కోరారు. జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్ షేక్ మీరాహుస్సేన్ మాట్లాడుతూ. రానున్న 40 రోజులలో పదవ తరగతి విద్యార్థులు, టీచర్స్ కు ఉపయోగపడే విధంగా ఐపాస్ పుస్తకం డిజైన్ చేయబడిందని, ఎగ్జామినేషన్ పాయింట్ ఆఫ్ వ్యూలో ఆంగ్ల గ్రామర్, డిస్కోర్సెస్, కాంప్రహెన్సివ్ ప్యాసేజెస్, ఒకేబ్యులరీ పై విద్యార్థులు పట్టు సాధించడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమాన్ని విస్తృత పరుచుటకు, ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో ఆంగ్ల భాష నైపుణ్యాలను పెంపొందించుటకు, ఆంగ్ల భాష పై పట్టు సాధించడానికి ఈ పుస్తకం ఎంతో ఉపయుక్తం అన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రాక్టీస్ చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ షేక్ దస్తగిరి, వైస్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, షరీఫ్, కొత్తగూడెం జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్ షేక్ మీరా హుస్సేన్, పాల్వంచ డివిజన్ ఎల్టా ప్రెసిడెంట్ వెంకన్న, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మాధవరావు, ఏఎంవో నాగరాజశేఖర్, సైదులు, సతీష్, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సర్పంచ్ కు ఆత్మీయ సన్మానం.



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండలంలోని బిల్లుడు తండా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అజ్మీర గలకను పలువురు శాలువాలతో సన్మానించి గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన సర్పంచు కు అభినందించారు. మాట్లాడారు.నాపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఐదు సంవ్సరాలపాటు అందుబాటులో ఉండి అభివృద్ధి చేసుకోవడం జరిగిందనీ అలాగే గ్రామ అభవృద్ధికి చేయూత నందించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి హాతిరాం నాయక్, ఉపాధ్యక్షులు భూక్య రాంజీ నాయక్, హెచ్ఎం లోక్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, అంగన్వాడి టీచర్లు సరోజ, పూర్ణ, అమ్మి, సుగుణ, ఆయాలు పాల్గొన్నారు.

## ఘనంగా పి ఆర్ టి యు 53వ ఆవిర్భావ దినోత్సవం.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు 53వ ఆవిర్భావ దినోత్సవంను టేకులపల్లి లో ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేట్ జిల్లా అధ్యక్షులు పూణెం నరసయ్య , రాష్ట్రకార్యదర్శి రవీందర్, కార్యదర్శి విజయనిర్మల , జిల్లా కార్యదర్శి కె. ప్రసాద్ , మండల అధ్యక్షులు జి మోతిలాల్ లు మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు తమ వంతు కృషి చేయాలన్నారు.గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను బాగా నిర్లక్ష్యం చేసిందని, 317 జీవో తీసుకు రావడం ద్వారా అనేక మంది ఉపాధ్యాయులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎన్నికల మేనఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, 40% ఫిట్మెంట్తో కూడిన పి ఆర్ సి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న 3 డి ఎ లతో పాటు, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని, ఐటీడీఏ ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడంతో పాటు రాష్ట్రంలోని సింగరేణి పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులందరికీ 12 నెలల వేతనంతో పాటు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేసే విధంగా ప్రభుత్వం దృష్టికి సమస్యలన్నింటిని తీసుకెళ్లి, పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు బి బాలు, కేజీబీవీ ఎస్ఓ సంతు,పార్వతీ,బి బాలాజీ,డి మంగీలాల్ ,రాజేష్ కన్నా , ఎం .పద్మా తదితరులు పాల్గొన్నారు.

### మన గ్రామ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు ఉండాలి.

వైద్యశాలలో సౌకర్యాలు కల్పించడం కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మొండికుంట ఎన్నారై కందిమల్ల సత్యనారాయణ రెడ్డి.మొండికుంట గ్రామ నివాసులు అమెరికాలో వివిధ హోదాల్లో స్థిరపడిన కందిమల్ల సత్యనారాయణ రెడ్డి జాలే సుధాకర్ రెడ్డి తమ సొంత గ్రామం మొండికుంటకు వచ్చిన సందర్భంగా మొండికుంట గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించారు అక్కడ సిబ్బందిని హాస్పటల్లోని స్థితిగతులను తెలుసుకున్నారు వెంటనే హాస్పిటల్ మెరుగైన సౌకర్యాలు కల్పించాలని 50,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు వారికి పుట్టిన ఊరు మీద మమకారం మరువలేనిదని వారి అంతరంగం చూస్తే ఇట్టే తెలిసిపోతుంది ఖండాలు దాటిన వారికి పుట్టిన గడ్డమీద ఉన్న అభిమానానికి గ్రామస్తులు వారికి అభినందనలు తెలిపారు.



# ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ బిసి అభ్యర్థిని ఎంపిక చేయనున్నారా.

**- దరఖాస్తు చేసుకున్న ఆరుగురిలో ఎవరిని వరించేనూ**

**- తనకే వస్తుందంటున్న నాగా సీతారాములు**

**- అధిష్టానం మదిలో నాగా ఉన్నారా....**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ఆ పార్టీ అధిష్టానం బిసి అభ్యర్థిని ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది.... ఖమ్మం పార్లమెంట్ నుండి కాంగ్రెస్ పార్టీ తరపున ఆరుగురు నేతలు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగేది తానంటూ తానేనంటూ ప్రముఖులు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా ప్రచారం నెలకొంటుంది. అయితే ఖమ్మం పార్లమెంట్ నుండి రాష్ట్ర మంత్రులకు సంబంధించిన బంధుగనం తాలుకు అనుచరులు మాత్రం తమ నాయకుల బంధువులకే దక్కుతుందని విస్తృత ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతుందంటూ పలు వేదికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసంగాలు నిర్వహించారు. అదే కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం తమ బంధువులకు సంబంధించిన అభ్యర్థులను ఎంపిక చేయించుకునేందుకు అధిష్టానంతో లాభియింగులు చేసుకుంటున్నట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. కాగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణికి మాత్రమే ఖమ్మం పార్లమెంట్ బరిలో దిగేందుకు అకాశాలు ఉన్నాయంటూ ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీలోని ఆ వర్గానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా విస్తృత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి మాత్రం ఖమ్మం జిల్లా ఆడపడుచుగా తనను ప్రజలు గుర్తించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఆమె బరిలో



దిగాలంటూ తనపై వత్తిడి వస్తుందని పలు మీడియా పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతుంది. అంతేకాకుండా మరో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు కూడా పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటింప చేసుకునేందుకు ఆయనకున్న పలుకుబడి ద్వారా ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు కాంగ్రెస్ శ్రేణుల ద్వారా తెలుస్తోంది. మరో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన తనయుడు యుగంధర్‌ను కూడా పార్లమెంట్‌కు పోటీ చేయించేందుకు ఆ పార్టీ అధిష్టాన వర్గంపై వత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి, తుమ్మలలు కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీకి ప్రజల నుండి ఆదరణ లబించింది. ఈ క్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 9 అసెంబ్లీ స్థానాలకు గాను 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరచిన సిపిఐ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. దీనిని ఆసరా చేసుకొని పార్లమెంట్‌ను కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుంటామన్న ధీమా ఆ నాయకుల్లో నెలకొంది. ఇదిలా ఉండగా ఖమ్మం జిల్లాలో బిసి సామాజిక వర్గం అధికసంఖ్యలో ఉండటాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం సదరు పార్లమెంట్ అభ్యర్థిగా బిసి సామాజిక వర్గానికి ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో అవకాశం కల్పించేందుకు పరిశీలన చేస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తోంది. అయితే కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల బరిలో దిగేందుకు ఆ పార్టీ సీనియర్ నాయకులు బిసి సామాజిక వర్గానికి చెందిన నాగా సీతారాములు విశ్వప్రయత్నం చేశారు. కానీ కాంగ్రెస్ సిపిఐ పొత్తులో భాగంగా సదరు స్థానాన్ని సిపిఐ పార్టీకి కేటాయిస్తున్నట్లు రాష్ట్ర పార్టీ నాయకత్వం చెప్పడమే కాకుండా ఆ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన బాధ్యతను కూడా సీతారాములుకు అప్పగించడంతో శక్తి వంచన లేకుండా సిపిఐ నాయకులతో కలిసి విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ నుండి కూడా పోటీ చేసేందుకు ఆయన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి దరఖాస్తు చేసుకోవడమే కాకుండా సిఎం రేవంత్‌రెడ్డికి కూడా జరిగిన విషయాలన్నింటిని వివరించినట్లు తెలిసింది. గత 20 యేళ్ళ కాలంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా జెండా మోస్తూ ఎంతగానో పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే యాదవ సామాజిక వర్గానికి చెందిన జనాభా కూడా అధికంగా ఉండటాన్ని గమనించిన కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధిస్టానం ఆయనను ఎన్నికల బరిలో దించేందుకు యోచిస్తున్నట్లు ఇప్పటికే కుటుంబపాలన జరిగిందని అనేక సభల్లో, సదస్సుల్లో ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దీనిని గమనించి నాగా సీతారాములు అభ్యర్ధనను పరిగిణలోకి తీసుకునే అవకాశాలు లేకపోలేదు. అదే కానీ జరిగితే సీతారాములుకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా అవకాశం దక్కుతుందో లేదో వేచి చూడాల్సిందే.....

# సునీతారావును సన్మానించిన మహిళా కాంగ్రెస్ నేతలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – రాష్ట్ర కాంగ్రెస్ మహిళా సంఘం అధ్యక్షురాలు సునీతా రావు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఇల్లందు కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప ఆధ్వర్యంలో కొందరు మహిళ నాయకులు ఆమెను శాలువాతో సన్మానించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహిళలంతా ఐక్యంగా ఉండి పార్టీ టికెట్ ఇచ్చిన అభ్యర్థిని గెలిపించాలని రాష్ట్ర అధ్యక్షులు చెప్పినట్లు స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమానికి మేదర నిర్మల, బత్తుల చెంచమ్మ, కమలాదేవి, సునీత తదితరులు తరలివెళ్లారు.

# ఐ అండ్ పీ ఆర్ కమీషనర్‌ను దోసపాటి



అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్ర ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ (ఐ అండ్ పిఆర్) స్పెషల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్.హన్మంతరావుని హైద్రాబాద్‌లో వారి కార్యాలయంలో శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఈ నెల 16 న జిల్లా బంద్‌ను జయప్రదం చేయండి.



**– దేశ సంపదను లూటీ చేస్తున్న బిజెపి, కార్పోరేట్ శక్తులను తరిమికొడదాం.**

**– అఖిలపక్ష పార్టీలు, సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ యూనియన్లు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మె, భారత్ బంద్ కార్యక్రమం జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు, వ్యాపార వర్గాలకు అఖిల పక్ష పార్టీల నాయకులు జిల్లా పరిషత్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంచర్ల చంద్రశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే.సాబీర్‌పాషా, సిపిఎం సీనియర్ నాయకులు కాసాని అయిలయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ముద్దా బిక్షం, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎల్ విశ్వనాథం, ఉమర్, టిడిపి అధికార ప్రతినిధి కోటయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడెం క్లబ్ లో సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ట్రేడ్ యూనియన్ల ఆద్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జమలయ్య, అన్నవరపు సత్యనారాయణ ల అద్యక్షతన జరిగింది,ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16 న జరిగే సమ్మె, జిల్లా బంద్ ను జయప్రదం చేయాలని , భారత దేశ ప్రభుత్వ రంగ సంస్థలను, రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, రైతు, కార్మిక హక్కుల కోసం, పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, డిమాండ్ చేస్తూ జరిగే సమ్మె, బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, విద్యాసంస్థలు, వ్యాపారస్తులు సహకరించాలని తీర్మానాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ప్రవేశపెట్టారు,ఐఎఫ్ టీయూ జిల్లా నాయకులు సారంగపాణి బలపరిచారు, కార్మికులు, కర్షకులు చేస్తున్న ఈ పోరాటానికి ప్రత్యక్షంగా పాల్గొంటామని సంపూర్ణ మద్దతు ప్రకటించి నేతలు అభివాదం చేశారు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించడంలో, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడం కోసం, దేశాన్ని కాపాడుకోవడం కోసం జరిగే ప్రతి పోరాటం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అగ్రభాగాన ఉంటుందన్నారు, ఫిబ్రవరి 16 న జరిగే జిల్లా బంద్ ను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలకు, వ్యాపార వర్గాలకు, విద్యా సంస్థల యాజమాన్యాలకు, పరిశ్రమల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే ఎం జిల్లా కన్వీనర్లు రేపాకుల శ్రీనివాస్, బానోత్ ఊక్ల, కందగట్ల సురేందర్, ఐఎఫ్ టీయూ నాయకులు యాకూబ్ షావళి, ఏఐటీయూసీ నాయకులు నగేష్, సీఐటీయూ నాయకులు డి.వీరన్న, భూక్యా హర్జ, పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి పృథ్వి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హరిక్రిష్ణ, పట్టణ పేదల సంఘం నాయకులు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామంలోని గుడి నిర్మాణం అద్భుతంగా ఉంది

**– మొండికుంట ఎన్ఆర్ఐలు....**

అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) – అశ్వాపురం మండలంలోని మొండికుంటలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నిర్మాణం శరవేగంగా సాగుతుంది. మొండికుంట గ్రామ నివాసులు అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐలు కందిమల్ల సత్యనారాయణరెడ్డి, జాలే సుధాకర్ రెడ్డిలు గ్రామానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. మన సొంత ఊరిలో చాలా రోజుల తర్వాత ఓ అద్భుతమైన గుడి నిర్మాణం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధికి మా తోడ్పాటు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారిని గుడి నిర్మాణ కమిటీ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



